


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 21-07-2026 పేజీలు : 16


## ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయంపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



10 పేజీలో...

## చౌటకూర్-లక్ష్మీసాగర్ రహదారిని వెంటనే బాగు చేయాలి

- భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్డు.. ప్రమాదకరంగా మారిన ప్రయాణం
- అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని స్థానికుల విజ్ఞప్తి

చౌటకూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రం నుంచి పోసానిపల్లి, బొమ్మారెడ్డిగూడెం మీదుగా లక్ష్మీసాగర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతింది. రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని వాపోతున్నారు. వరుసగా వర్షాలు కురుస్తుండటంతో రహదారి పరిస్థితి రోజురోజుకూ మరింత అధ్వానంగా మారుతోందని తెలిపారు.ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



## కుత్బుల్లాపూర్‌లో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై రాజకీయ పార్టీలతో కీలక సమావేశం

- ప్రత్యేక సమగ్ర సవరణ
- రెండువేల ఇరవై ఆరు ప్రక్రియపై అధికారుల అవగాహన
- కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనల ఆహ్వానం
- పోలింగ్ కేంద్రాల స్థాన మార్పుపై సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి
- సమావేశానికి హాజరైన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల సర్కిల్ పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ--2026 కార్యక్రమం, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించిన అంశాలపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణను మరింత పారదర్శకంగా, ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, అవసరమైతే వాటి స్థానాలను మార్చడం వంటి అంశాలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కోరారు. ఏదైనా పోలింగ్ కేంద్రం స్థాన మార్పు అవసరమైతే లేదా ఇప్పటికే ఉన్న పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం

4 పేజీలో...


## 'అత్యవసర పరిస్థితులలో ప్రజలకు అందుబాటులో'

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మందమర్రి,జూలై 30 (విజన్ ఆంధ్ర) : ప్రస్తుతం నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ పరిధిలోని 19,7 వార్డులలో నెలకొన్న స్థితులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఎ.సి.పి.కిరణ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ రాజలింగు,ఎమ్మార్వో సతీష్ లతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర సేవలను అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మందమర్రి మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కామాఖ్య అమ్మవారి ఆలయానికి వెళ్లే దారిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అలాగే 7వ వార్డులో కూలిన ఇంటి గోడ స్థితిని పరిశీలించి సంబంధిత ఇంటి యజమానులకు పరిహారం అందించి ఇంటిని నిర్మించేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## గుంతల మయంగా మారిన గజ్వేల్ రహదారి



**- జాలిగామ ప్రధాన రహదారి**

**- తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**

గజ్వేల్, 30 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గజ్వేల్ నుండి జాలిగామ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తీవ్ర అద్వానంగా తయారైంది.

5 పేజీలో...

# కాలనీల సమస్యలపై కొలుకుల జగన్ పాదయాత్ర



-తాగునీటి పైప్‌లైన్ సమస్యలపై స్థానికుల నుంచి వినతులు
-భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల దుస్థితిపై ప్రత్యక్ష పరిశీలన
ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ

జగద్గిరిగుట్ట, జూలై 30 (విజన్ ఆంధ్ర): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని న్యూ రాజీవ్‌గాంధీనగర్, వాంబే కాలనీల్లో నెలకొన్న తాగునీటి పైప్‌లైన్, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలపై మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ గురువారం పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని పలు వీధుల్లో పర్యటించిన ఆయన స్థానికులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సీసీ రోడ్ల లేమితో వర్షాకాలంలో రాకపోకలు మరింత కష్టంగా మారాయని స్థానికులు వివరించారు. అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తాగునీటి పైప్‌లైన్, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులను కోరారు. ఈ పాదయాత్రలో నాయకులు సాయిలు యాదవ్, రాకేష్, మురళి, రవి, బాలు నాయక్, ఆంజనేయులు, శ్రీశైలం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొనగా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.

# భారీ వర్షాల వల్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై రమ్య**



గాదిగూడ, జూలై 30(విజన్ ఆంధ్ర):భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప మండల ప్రజలు బయటకు వెళ్లవద్దని గురువారం గాదిగూడ మండల పోలీస్ శాఖ అధికారి ఎస్సై రమ్య సూచించారు.ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు లేదా రహదారులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను వరద నీరు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులు,పశువుల కాపరులు వర్షం,పిడుగులు పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు.వాహనదారులు ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ప్రయాణించాలని,రహదారుల పరిస్థితిని తెలుసుకున్న తర్వాతే ప్రయాణాలు చేపట్టాలని తెలిపారు.రహదారులు దెబ్బతినడం,చెట్లు కూలిపోవడం,వరద నీరు చేరడం లేదా రహదారులపై నీరు ప్రవహించడం వంటి పరిస్థితులు ఎదురైతే అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.గాదిగూడ మండల పోలీసు సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాలు, వాగులు, ప్రధాన రహదారులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఎన్డీవీ క తెలిపారు.ప్రజలందరూ పోలీసు శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటిస్తూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ఎస్సై రమ్య విజ్ఞప్తి చేశారు.

# జేఏసీ, గెజిటెడ్, ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు మేల్కోవాలి

**పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి**

**- ఎడబోయిన సుధాకర్ రెడ్డి జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ప్రెసిడెంట్**

అక్కన్నపేట, జూలై 30 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో జేఏసీ, గెజిటెడ్, ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకత్వం మరింత చొరవ చూపాలని పలువురు ఉద్యోగ, పెన్షనర్ వర్గాలు కోరుతున్నాయి. గత ప్రభుత్వం నుంచి వచ్చిన సమస్యలు కొనసాగుతుండగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా వాటి పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన మూడు డీఏలు కూడా గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్నవేనని, ప్రస్తుత పాలనా కాలానికి సంబంధించిన ఒక్క కొత్త డీఏ కూడా మంజూరు కాలేదని పేర్కొంటున్నారు. ప్రస్తుతం మొత్తం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. గతంలో విడుదలైన ఏరియర్స్ ఇన్‌స్టాల్‌మెంట్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఉద్యోగులు, పెన్షనర్లకు చేతికి వచ్చే నికర జీతం, పెన్షన్ నెలనెలా తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నిత్యావసర వస్తువులు, వైద్య ఖర్చులు, విద్య, కుటుంబ అవసరాల వ్యయం భారీగా పెరగడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.

ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఇజూా) పేరుతో ప్రతి నెల జీతం, పెన్షన్ నుంచి 1.5 శాతం కోత విధిస్తూ, క్యాష్‌లెస్ వైద్యం పేరుతో ప్రభుత్వం అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తోందని విమర్శిస్తున్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి వసూలు చేస్తున్న మొత్తంతోనే మెరుగైన ప్రైవేట్ ఆరోగ్య బీమా పొందే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

2023 పీఆర్సీ అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, ప్రావిడెంట్ ఫండ్, ప్రభుత్వ బీమా, సరెండర్ లీవ్ బిల్లులు, రిటైర్మెంట్ బకాయిల చెల్లింపు వంటి ప్రధాన సమస్యల పరిష్కారంపై సంఘాల నాయకత్వం దృష్టి సారించాలని కోరుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన హక్కులను సాధించేలా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో సంఘాల నాయకత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి, పెండింగ్ అంశాలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# మోదీనే రాజీనామా చేయాలి: చాడ వెంకటరెడ్డి

అక్కన్నపేట, జూలై 29 (విజన్ ఆంధ్ర) : నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నాగెల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్‌ల కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ దెబ్బతిన్నదని ఆరోపించారు. ఎన్‌టీఏను రద్దు చేసి, పోటీ పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనపై జరిగిన లాఠీచార్జ్ అమానుషమని ఖండించారు. దేశంలో మార్పు కోసం "మార్పు కావాలి -- బీజేపీ పోవాలి" నినాదంతో ఆగస్టు 6 నుంచి 15 వరకు గ్రామాల్లో సీపీఐ పాదయాత్రలు





నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరి శ్రీనివాస్, కనుకుట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఝరి-బి వాగుపై వంతెన నిర్మాణం - గ్రామస్థుల డిమాండ్

తానూర్ :జూలై 30:విజన్ ఆంధ్ర : తానూర్ మండలంలోని ఝరి-బి గ్రామం వద్ద ఉన్న వాగుపై వెంటనే వంతెన నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఎదురవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తానూర్ మండలంలోని ఝరి-బి గ్రామం వద్ద ఉన్న వాగుపై వెంటనే వంతెన నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఎదురవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ మాట్లాడుతూ, వాగు దాటితేనే గ్రామం బయటకు వెళ్లే పరిస్థితి ఉందని తెలిపారు. రైతులు పొలాలకు వెళ్లాలన్నా, పశువులను మేతకు తీసుకెళ్లాలన్నా, కూలీ పనులకు వెళ్లాలన్నా ప్రాణాలను పణంగా పెట్టి వాగు దాటాల్సి వస్తోందని అన్నారు.

ముఖ్యంగా అత్యవసర వైద్య పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. అర్ధరాత్రి వేళల్లో అనారోగ్యం పాలైన వారిని ఆసుపత్రికి తరలించే అవకాశం లేక



న ం క య్ న్ తా న అనుభవిస్తున్నామని, గతంలో కూడా ఇలాంటి పరిస్థితుల వల్ల తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అధికారులు వచ్చి పరిస్థితిని పరిశీలించి వెళ్లిపోతున్నారని, కానీ వంతెన నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఝరి-బి వాగుపై శాశ్వత వంతెన నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని గ్రామస్థులు కోరారు. డిమాండ్‌ను పట్టించుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఆసిఫ్ అలీ ని సన్మానించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తలకొండపల్లి, జూలై30 (విజన్ ఆంధ్ర); నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఆసిఫ్ అలీ ని తెలంగాణ రాష్ట్ర టాస్క్ సిఓఓ ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆసిఫ్ అలీ ని శాలువాలతో సన్మానించి,వారిని అభినందించి సంతోషాన్ని వ్యక్తపరిచారు.వారి రాజకీయ జీవితంలో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ అభివృద్ధికి కేంద్ర నిధులే లక్ష్యం...

**- ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా జూలై 30 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు కోసం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఢిల్లీలో మూడు రోజుల పర్యటన చేపట్టారు ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు నియోజకవర్గంలోని రహదారులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సిఆర్ఐఫ్ నిధులు మంజూరు చేయడంతో పాటు ఇతర కీలక అభివృద్ధి పనులకు అవసరమైన కేంద్ర నిధులు విడుదలకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన మంత్రిని కోరారు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో మరిన్ని నిధులు తీసుకురావడానికి నిరంతర కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు ఢిల్లీలోని తన మూడు రోజుల పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఆర్మూర్ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలు ప్రాజెక్టులపై చర్చించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్టు ఎమ్మెల్యే వెల్లడించారు

## మండల సమీక్ష సమావేశంలో పడకల్ గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

తలకొండపల్లి, జులై30 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి పడకల్ గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు వినతి పెట్టారు.పడకల్ గ్రామంలో ఉన్న సమస్యలు తలకొండపల్లి నుండి రావిచెడు వరకు బీటీ రోడ్డు, పెద్దూరు తండా నుండి పడకల్ వరకు బీటీ రోడ్డు, గ్రామంలో ఐరన్ ఎలక్ట్రికల్ పోల్స్ తీయించి, సిమెంట్ పోల్స్ వేయించాలని, గ్రామంలో లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని,వెటర్నరీ డాక్టర్లను నియమించాలని, సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని పడకల్ గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యాట గీత, ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి,గ్రామ ముఖ్య నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కడెం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల



కడెం :జూలై 30:విజన్ ఆంధ్ర : జిల్లాలో మొన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గురువారం కడెం ప్రాజెక్టును సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్టు నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ప్రజల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే రెండు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు.అలాగే కడెం ప్రాజెక్టు, ఇతర వాగులు, వంకలు, చెరువులు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లరాదని, సెల్ఫీలు లేదా వీడియోలు తీసేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. గొర్రెలు, పశువుల కాపరులు, మత్స్యకారులు నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలను దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు.గ్రామాలు, పట్టణాల్లో పాత ఇళ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆపత్కాల పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్, డీఆర్డీఓ వీడీ విజయలక్ష్మి, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, కడెం మండల తహసీల్దార్, ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈ, కడెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ సత్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలకు నూతన బోర్‌వెల్ సౌకర్యం

-ఎంపీ లాడ్స్ నిధులతో బోర్‌వెల్ ప్రారంభం

-మాజీ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి వినతికి ఎంపీ ఈటల రాజేందర్ సానుకూల స్పందన

-విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల అవసరాలకు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

-ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

-ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ కట్టుబడి పనిచేస్తోంది: భరత్ సింహా రెడ్డి

-పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి ఫలితం



కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీ లాడ్స్ (పైలాడ్స్) నిధులతో ఏర్పాటు చేసిన నూతన బోర్‌వెల్‌ను గురువారం ప్రారంభించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల అవసరాలకు నీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. మాజీ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి సమర్పించిన వినతిపత్రానికి సానుకూలంగా స్పందించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా బోర్‌వెల్ మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో గురువారం ఆ బోర్‌వెల్‌ను అధికారికంగా ప్రారంభించి పాఠశాలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించే దిశగా బోర్‌వెల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజా అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లో మెరుగైన వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని నూతన బోర్‌వెల్ ప్రారంభోత్సవాన్ని స్వాగతించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ఊతమిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో బీజేపీ క్షేత్రస్థాయి కార్యాచరణ

- ఎస్ఆర్ఐ కార్యక్రమంలో విస్తృతంగా ఓటర్ల వివరాల పరిశీలన
- రాష్ట్ర కమిటీ పిలుపుతో 'మండల ప్రభాస్ అభియాన్'కు శ్రీకారం
- రోడా మేస్త్రి నగర్ డివిజన్‌లో ఇంటింటికీ ఓటరు జాబితా పరిశీలన
- అర్హుల పేర్ల నమోదు, మరణించినవారి, డూప్లికేట్ పేర్ల తొలగింపుపై దృష్టి
- బీఎల్ఏ-2లు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లతో సమీక్ష సమావేశం
- జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ పాల్గొని దిశానిర్దేశం
- ప్రజాస్వామ్య బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు

కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఆర్ఐ) కార్యక్రమంలో భాగంగా గురువారం 24 గంటల మండల ప్రభాస్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 279వ డివిజన్ రోడా మేస్త్రి నగర్ పరిధిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా కార్యకర్త పులి రాజు నివాసంలో అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బీఎల్ఏ-2లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్రంగా చర్చించి, అర్హులైన కొత్త ఓటర్ల పేర్ల నమోదుకు, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓటర్ల పేర్ల తొలగింపునకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రచ్చ చక్రధర్ మాట్లాడుతూ, పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదవ్వడంతో పాటు, అనర్హ పేర్ల తొలగింపుపై కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడా మేస్త్రి నగర్ డివిజన్ కోఆర్డినేటర్ భానుచందర్ వర్మ, గడ్డం రామ్‌రెడ్డి, ఎల్‌వీ రెడ్డి, టి. రాము, గోవర్ధన్ రెడ్డి, గడ్డం ప్రతాప్ రెడ్డి, మాణిక్ రెడ్డి, నరేష్ గౌడ్, మణి, కృష్ణ, నరసింహాతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## –తహసీల్దార్ నామాల కిష్టయ్య



చౌటకూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర ):మండల పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని చౌటకూర్ తహసీల్దార్ నామాల కిష్టయ్య సూచించారు. వర్ష తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. తాసిల్దార్ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు:విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త: భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదు. తెగిపడిన విద్యుత్ తీగలను, స్తంభాలను ఎట్టిపరిస్థితుల్లోనూ తాకరాదు. చెట్ల కింద నిలబడరాదు: వర్షంతో పాటు భారీ గాలులు, ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ఎవరూ చెట్ల కింద నిలబడకూడదు. ప్రజలు ముందస్తు అప్రమత్తతతో ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని ఈ సందర్భంగా తహసీల్దార్ పేర్కొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై రాజకీయ పార్టీలతో కీలక సమావేశం

ఉంటే, సంబంధిత కారణాలతో కూడిన ప్రతిపాదనలను లిఖితపూర్వకంగా సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అందిన ప్రతిపాదనలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమావేశానికి హాజరైన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించిన పలు సూచనలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు మరింత మెరుగైన ఎన్నికల సేవలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఏరియా ఎన్నికల నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, సహాయ మున్సిపల్ కమిషనర్ పి. సునీత, ఎన్నికల సూపరింటెండెంట్ ఆర్. గిరిబాబుతో పాటు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీలతో సమన్వయం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ఎన్నికల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఎన్నికల యంత్రాంగం కట్టుబడి ఉందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## - కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి

విజన్ ఆంధ్ర కేశంపేట 31 కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అమవతి గణేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.



# ప్రజల అభిష్టం మేరకు ఆలయ కమిటీ పాలకవర్గం

## - అనంత పద్మనాభ స్వామి ఆలయ చైర్మన్ లక్ష్మయ్య



చౌటకూర్ జూలై 30 :- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామ ప్రజల అభిష్టం మేరకు శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ పాలకవర్గం కొనసాగుతుందని చైర్మన్ భానూరి లక్ష్మయ్య తెలిపారు. గురువారం నాడాయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆలయ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటై ఏడాది 8 నెలలు అయిందన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆశీస్సులు, కాంగ్రెస్ గ్రామ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఆలయ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ పాలకవర్గం పదవీ కాలం ముగిసిందని, కొందరు ప్రచారం చేస్తున్నారని, గడువు ముగిసినప్పటికీ, మంత్రి సహకారంతో పాలకవర్గం పదవిలో కొనసాగుతుందని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామంలో పటిష్టం చేయడంతో పాటు గత ఏడాది డిసెంబరులో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారు గెలుపొందేలా ఆలయ కమిటీ పాలకవర్గం ఆహర్నిశలు పని చేసిందని గుర్తు చేశారు. ఏడాదిన్నర కాలంలో ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని పేర్కొన్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠింపజేసి వార్షిక బ్రహోత్మవాలను అంగరంగ వైభంగా నిర్వహించామన్నారు. ఆలయం ఎదురుగా ఖాళీ స్థలంలో మొరం, మట్టి పోయించి గుంతలుగా ఉన్న స్థలాన్ని చదును చేశామన్నారు. వాహహనాలు నిలిపేందుకు పార్కింగ్, గార్డెనింగ్, మొక్కలు నాటి ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నూతన పాలకవర్గం పదవి బాధ్యతలు చేపట్టాక ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని చైర్మన్ భానూరి లక్ష్మయ్య స్పష్టం చేశారు. ప్రభుత్వంలో దామోదర రాజనరసింహ మంత్రిగా కొనసాగినంతకాలం ఆలయ కమిటీ పాలకవర్గం మనుగడలో ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేని కొంత మంది షార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కార్యక్రమం



చౌటకూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై ప్రత్యేక అవగాహన, నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యను మధ్యలోనే నిలిపివేసిన వారు (డ్రాపౌట్స్), వివిధ కారణాల వల్ల సాధారణ పాఠశాల విద్యను కొనసాగించలేకపోయిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను పునరుద్ధరించుకునే మంచి అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్. వెంకటస్వామి పాల్గొని ఓపెన్ స్కూల్‌లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, ప్రవేశ ప్రక్రియ, విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా వివరించారు. చదువును మధ్యలో ఆపేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య దిశగా ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రామాదేవి మాట్లాడుతూ.. విద్యకు దూరమైన వారికి పునరావకాశం కల్పించడమే ఓపెన్ స్కూల్ ప్రధాన ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రవేశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జలసిరి ప్రత్యేక గ్రామసభలో భూగర్భ జలాల పెంపుపై అవగాహన

- ఇంటికి ఒక ఇంకుడు గుంత..
-పొలానికి ఒక పంట కుంట నిర్మించుకోవాలి
- ఎంపీడీవో కే. శంకర్



చౌటకూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర ) : చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 'జలసిరి' ప్రత్యేక గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. శంకర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున, పడిన ప్రతి వర్షపు చుక్కనూ వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ ద్వారానే భవిష్యత్తులో భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ప్రతి పంట పొలానికి ఒక పంట కుంట (ఫార్మ్ పాండ్) తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఆయన కోరారు. వర్షపు నీటిని భూమిలోకి మళ్లించడం వల్ల నీటి కొరతను అధిగమించవచ్చని వివరించారు. గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి. సువర్ణ, శివంపేట గ్రామ సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, ఉపసర్పంచ్ సందీప్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎవరినిపడితే వారిని నమ్మకూడదు

## - మోసగాళ్ల చేతికి చిక్కి మోసపోకూడదు. గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్.



భూపాలపల్లి జిల్లా జులై 30 (విజన్ ఆంధ్ర) విద్యార్థులు ఎవరినిపడితే వారిని నమ్మి మోసపోవద్దని గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులతో మాట్లాడడం, స్నేహం చేయడం శ్రేయస్కరం కాదన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన జరగాలంటే ప్రతిఒక్కరు జాగ్రత్తగా మసులుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, డి.ఎల్.ఎస్.ఏ మెంబర్ మంగళపల్లి రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హర్, జూలై 30 విజన్ ఆంధ్ర : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ సూచించారు. గురువారం గ్రామ పంచాయతీ పరిధిలోని కొయ్యూరు, పి.వి. నగర్ లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానేరు పరివాహక ప్రాంతమైన పి.వి. నగర్ లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కోరారు. ప్రమాదకరమైన పాత ఇళ్లలో ఉన్నవారు ఆలస్యం చేయకుండా కొయ్యూరు గెస్ట్ హౌస్ లోని పునరావాస కేంద్రానికి రావాలన్నారు. ప్రజల రక్షణ కోసం తాను, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కటకం శ్రీనివాస్, వార్డు మెంబర్లు మధుసూదన్, నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 'సర్ డిజిటలైజేషన్ పూర్తి చేయాలి'


### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మందమర్రి, జూలై 30 (విజన్ ఆంధ్ర) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన భూభారతి,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. సాదా బైనమా,భూభారతి,రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ పన్ను బకాయిలను త్వరగా వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## మహబూబాబాద్‌లో ఇద్దరు గురుకుల విద్యార్థినులు అదృశ్యం

మహబూబాబాద్ బ్యూరో జులై 30 ( విజన్ ఆంధ్ర ) : మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు అదృశ్యమయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి టౌన్ సీఐ రఘుపతి రెడ్డికి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. విద్యార్థినుల ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.




# వర్షాకాల సమస్యలపై అప్రమత్తం..

- జీడిమెట్లలో ప్రత్యేక మాన్సూన్ కంట్రోల్ రూమ్
- జీడిమెట్ల సర్కిల్-55లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ప్రజల ఫిర్యాదులకు 24 గంటల సేవలు అందుబాటులోకి
- వర్షాల సమయంలో అత్యవసర సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఫిర్యాదుల కోసం 040-23090024 హెల్ప్‌లైన్ నంబర్ విడుదల
- క్షేత్రస్థాయిలో అధికారుల సమన్వయంతో వేగవంతమైన స్పందన
- ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి




కుత్బుల్లాపూర్, జులై 30 (విజన్ ఆంధ్ర): వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సేవలు అందించేందుకు జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో ప్రత్యేక మాన్సూన్ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. వర్షాల కారణంగా నీటి నిల్వలు, డ్రైనేజీ పొంగిపొర్లడం, చెట్లు విరిగిపడటం, రోడ్లపై నీరు నిలవడం, ఇతర అత్యవసర పరిస్థితులపై వెంటనే స్పందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే సంబంధిత విభాగాలకు చేరవేసి, వేగంగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలోని ప్రజలు వర్షాకాలానికి సంబంధించిన అత్యవసర సమస్యలు ఎదురైనప్పుడు 040-23090024 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని తెలిపారు. వర్షాకాలంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ప్రజలు కూడా అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకుని సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గుంతల మయంగా మారిన గజ్వేల్ రహదారి

- జాలిగామ ప్రధాన రహదారి
- తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి

గజ్వేల్, 30 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గజ్వేల్ నుండి జాలిగామ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తీవ్ర అధ్వానంగా తయారైంది. రహదారి పొడవునా పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఈ గుంతల్లో నీరు చేరిపోవడంతో రోడ్డుపై గుంతలు ఎక్కడున్నాయో తెలియక ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు చేరి గుంతలు కనిపించక పోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రహదారిపై రాకపోకలు నరకప్రాయంగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి విభాగం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ రహదారికి మరమ్మతులు చేపట్టి, గుంతలను పూడ్చివేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రిజర్వేషన్లను తొలగించాలనే డిమాండ్‌ను తిప్పికొట్టాలి



మంగపేట విజన్ ఆంధ్ర జులై 30 : రాజ్యాంగ పరిరక్షణ కోసం అణగారిన వర్గాలు ఐక్యం కావాలి: మాదిగ జాగృతి సంఘం రిజర్వేషన్లను తొలగించాలనే డిమాండ్లను దేశ ప్రజలు, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఐక్యంగా తిప్పికొట్టాలని మాదిగ జాగృతి సంఘం మరియు సామాజిక కార్యకర్త సాంబశివన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలపై నిర్మించబడిందని అన్నారు. చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో అవకాశాలు కల్పించడానికే రిజర్వేషన్ వ్యవస్థ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.

దేశ జనాభాలో సుమారు 7 శాతం మాత్రమే ఉన్న అగ్రవర్ణాలకు ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యూఎస్) కోటా ద్వారా 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని, అదే సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు లభిస్తున్న హక్కులు, అవకాశాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు అప్రమత్తంగా గమనించాలని కోరారు.రిజర్వేషన్లను వ్యతిరేకించే వారు ముందుగా కుల వివక్ష నిర్మూలన, భూమి, విద్య, సంపద వంటి వనరుల సమాన పంపిణీ కోసం ఉద్యమించాలని సూచించారు. రిజర్వేషన్లు, రాజ్యాంగ పరిరక్షణ అంశాలపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దుష్ప్రచారం జరిగితే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిఘటిస్తామని పేర్కొంటూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర అణగారిన వర్గాల ప్రజలు సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని మాదిగ జాగృతి సంఘం మరియు సామాజిక కార్యకర్త సాంబశివన్ పిలుపునిచ్చారు.

# గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



బోధన్, జులై30 (విజన్ ఆంధ్ర) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ పేర్కొన్నారు. గురువారం గ్రామ కార్యదర్శి రంజిత్, జీపీఏ కిరణ్ లతో కలిసి సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ గ్రామంలో పర్యటించారు. కూలిపోయిన ఇండ్లను, రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థలను పరిశీలించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కూనింటి రాజు, నర్రా సుధాకర్, సమీరుద్దీన్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రా పల్లన్న, తదితరులు ఉన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- శిథిలావస్థలో ఉన్న భవనాలు, చెట్ల కింద నిలబడొద్దు
- విద్యుత్ స్తంభాలు, పొంగిపొర్లుతున్న వాగుల వద్ద జాగ్రత్త
- అత్యవసర పరిస్థితుల్లో 'డయల్ 100'ను సంప్రదించాలి
- గజ్వేల్ సీఐ రవికుమార్



గజ్వేల్, 30 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల వ్యాప్తంగా వర్షాలు, ఈదురుగాలులు కురుస్తున్నందున ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గజ్వేల్ సీఐ రవికుమార్ సూచించారు. వర్షాల ప్రభావంతో ఏమైనా సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని ఆయన తెలిపారు. కూలిపోయే ప్రమాదం ఉన్న పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న గోడలు, చెట్ల కింద నిలబడకూడదన్నారు. ఈదురుగాలుల వల్ల విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లరాదన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు, కల్వర్టులను దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసు యంత్రాంగం మరియు అత్యవసర సేవలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయన్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగినా లేదా ఆపద వచ్చినా వెంటనే డయల్ 100కి కాల్ చేయాలన్నారు.

# చిన్ననాటి స్నేహితుల చేయూత



మందమర్రి, జూలై 30 (విజన్ ఆంధ్ర) : అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్ననాటి స్నేహితుడు రామకృష్ణకు గురువారం తోటి స్నేహితులు చేయూతనందించారు. రామకృష్ణా వ్వూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసున్న 2000/01 బ్యాచ్ స్నేహితులు సేకరించిన 28 వేల రూపాయల నగదును ఖర్చుల కొరకు రామకృష్ణ కూతురుకు అందించారు.

# సామెల్ కుటుంబానికి సర్పంచ్ నవనీత అశోక్ ఆర్థిక సాయం

చౌటకూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండల పరిధిలోని గంగోజీపేట గ్రామానికి చెందిన కాశపాగ సామెల్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నవనీత అశోక్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని సామెల్ కుమారులు సంజీవ, గంగయ్యలకు సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం నిర్వహించిన సామెల్ అంత్యక్రియల్లో ఉపసర్పంచ్ తస్లీమా బేగం, వార్డు సభ్యులు, రాజాగౌడ్, ప్రసాద్, శేఖర్, గ్రామ అధ్యక్షుడు బాలగౌడ్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. సామెల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

-"ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" పేరిట బీజేవైఎం నిరసన
-ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు డిమాండ్
-విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
-విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని బీజేవైఎం స్పష్టం
-రాష్ట్ర బీజేవైఎం మీడియా కన్వీనర్ నాగదీప్ గౌడ్‌తో పాటు హాజరైన పలువురు నాయకులు



కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" పేరిట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉన్నత విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయం ఆలస్యం కావడం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీజేవైఎం పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం మీడియా కన్వీనర్ నాగదీప్ గౌడ్తో పాటు రావుల పృథ్వి కుమార్, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీనాథ్, మంజునాథ్ తదితర బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

కుల్కచర్ల, జులై, 30(విజన్ ఆంధ్ర) : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించినట్లు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కుల్కచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎంత శాతం నమోదైంది, ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎస్ఐఆర్ గడువు ముగియడానికి మరి కొన్ని రోజులే ఉందన్నారు. అందుకే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నమోదు ప్రక్రియ వంద శాతం పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత బీఎల్ఓలపైనే ఉందన్నారు. అర్హులైన వారి ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని అధికారులకు సూచించారు.



కార్యక్రమంలో కుల్కచర్ల సర్పంచి అంజిలయ్య, ఉప సర్పంచి విజయ్ కుమార్, మాజీ ఎంపిటీసీ కృష్ణయ్య గౌడ్, మాజీ రైతు సమితి మండల అధ్యక్షుడు రాజు, నాయకులు మొగులయ్య, జనార్ధన్ రెడ్డి, కొండయ్య, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో అర్బన్ ఎమ్మెల్యే సూచన..**



నిజామాబాద్ జులై30:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యేధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నగరవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రధానంగా శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్ర పరచాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారులతో పాటు సంబంధిత విభాగాధిపతులు సిబ్బందితో సమాచారం తెలుసుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు. నాలాలు సరిగా లేనిచోట ముంపు సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అధిక వర్షపాతం నమోదైనప్పుడు నాలాలు వెంటనే శుభ్రం చేయాలన్నారు. నీరు నిండిన చోట తోడేందుకు భారీ మోటార్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైతే ప్రత్యేక బృందాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు.

# కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.6.58 లక్షలు

భీమదేవరపల్లి, జూలై 30(విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.6,58,502 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు తెలిపారు.
హుండీలో నోట్ల రూపంలో రూ.6,04,032, నాణేల రూపంలో రూ.54,470 లభించాయి. అదనంగా మిశ్రమ బంగారం 8 గ్రాములు, మిశ్రమ వెండి 660 గ్రాములు, విదేశీ కరెన్సీకి చెందిన 11 నోట్లు కూడా లభించాయి. హుండీ ద్వారా వచ్చిన నగదును యూనియన్ బ్యాంకులో జమ చేసినట్లు తెలిపారు.
హుండీ లెక్కింపు కార్యక్రమంలో హనుమకొండ పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, భక్తులు, శ్రీ భద్రకాళి సేవా సమితి, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. అని ఈవో కిషన్ రావు తెలిపారు





## వెల్టూరు మాజీ సర్పంచ్ గడ్డమీద సత్యనారాయణ మాతృమూర్తికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళి

సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద సత్యనారాయణ మాతృమూర్తి పార్వతమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సత్యనారాయణ స్వగృహానికి వెళ్లి పార్వతమ్మ అమృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గడ్డమీద సత్యనారాయణ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు చిక్కుల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, గొల్ల నవీన్ తదితరులు ఉన్నారు.

## కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 33వ రోజు నిరసన.

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్ )లోని ఏహెచ్‌పీ & సీహెచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ టెండర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీజీపీఈజేఏసీ (టీజీపీఈజాక్ ) ఆధ్వర్యంలో కేటీపీపీ ప్రధాన గేటు వద్ద 33వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల ప్రయోజనాలను కాపాడాలని, శాశ్వత ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని, ప్రైవేటీకరణ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. వక్తలు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల బలోపేతమే రాష్ట్ర విద్యుత్ రంగానికి మేలు చేస్తుందని, ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగుల భద్రతతో పాటు విద్యుత్ రంగం కూడా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వైటీపీఎస్ ఏహెచ్‌పీ & సీహెచ్‌పీ ప్రైవేటీకరణ టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీపీఈజేఏసీ అనుబంధ సంఘాలు, యూనియన్ల నాయకులు, ఇంజనీర్లు, ఉద్యోగులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై జీపీడీపీ సమావేశం

వెంకటాపురం జూలై 30 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా, వెంకటాపురం మండలం విఆర్కే పురం గ్రామ పంచాయతీ లో గురువారం సర్పంచ్ డిరమ్మ అధ్యక్షతన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక 2026 -27 సంవత్సరానికి జీడీపీపీసమావేశం నిర్వహించారు. గ్రామా అభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసి చర్చించుకుని, ప్రణాళికలు తయారు చేసే ఒక ప్రత్యేక సమావేశం. గ్రామానికి సంభందించిన పనులు, ఇతర అభివృద్ధి ప్రణాళికల పై నిర్ణయాలు తీసుకోవడం, గ్రామంలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి వంటి పనులను గుర్తించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిడెంనరేష్ బాబు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



## వర్షాలకు వరుసగా కూలుతున్న ఇళ్లు.. బాధితులను ఆదుకోవాలి

**18వ వార్డులో కూలిన ఇంటిని పరిశీలించిన మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్**



బెల్లంపల్లి జులై 30 విజన్ ఆంధ్ర : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు బెల్లంపల్లిలోని పలు కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో బుధవారం రాత్రి కూలిపోయిన ఇంటిని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా 18వ వార్డులో ఇప్పటికే మూడు ఇళ్లు కూలిపోయాయని, ఈ ఘటనలతో సుమారు రూ. 2 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే ఎంఆర్వో అధికారులు అత్యవసరంగా నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలు చేపట్టాలని, వర్షాల నేపథ్యంలో ప్రమాదకర స్థితిలో ఉన్న ఇళ్లను గుర్తించి, అవసరమైతే వాటిలో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణలో కూన శ్రీశైలం గౌడ్ భాగస్వామ్యం

**-ఓటరు వివరాల నమోదు పత్రాన్ని అధికారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే**
**-ప్రతి ఓటరు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపు**
**-ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని వ్యాఖ్య**
**-కుత్బుల్లాపూర్ ప్రజలు చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి**
**-గాజులరామారంలో స్వయంగా వివరాలు నమోదు చేసిన మాజీ ఎమ్మెల్యే**
**-సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనకు ప్రజల సహకారం అవసరమని సూచన**



కుత్బుల్లాపూర్, జులై 30 (విజన్ ఆంధ్ర); ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గురువారం తన స్వగ్రామమైన గాజులరామారంలో ఓటరు వివరాల నమోదు పత్రాన్ని స్వయంగా నింపి సంబంధిత స్థానిక ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా ప్రతి ఒక్కరూ తమ వివరాలను పూర్తిగా నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలందరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమగ్రంగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. స్వయంగా నమోదు పత్రాన్ని నింపి అధికారులకు అందజేయడం ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పిలుపునిచ్చారు.

## మండల స్థాయి అధికారులు ఎల్నినో సమస్యపై సమిష్టిగా పనిచేయాలి

- ఎల్నినో ఎఫెక్ట్ ను సమిష్టిగా ఎదుర్కొందాం.
- గ్రామ సమస్యలను ప్రజాప్రతినిధులు సత్వరలో పరిష్కరించాలి.
- షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.
- నందిగామలో మండల స్థాయి సమావేశం.

నందిగామ:జులై 30(విజన్ ఆంధ్ర న్యూస్); మండల స్థాయి అధికారులు రాబోవు ఎల్నినో సమస్యపై సమిష్టిగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని,ఎల్నినో ఎఫెక్ట్ ను అందరం సమిష్టిగా ఎదుర్కొందామని, గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.

ఎల్నినో సమస్యతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని రైతు వేదికలో నందిగామ మండల ఇంచార్జ్ ఎంపిడిఓ అరుంధతి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్,జెడ్పి సీఈఓ కృష్ణ రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులతో మండలంలో సమస్యలపై చర్చలు జరిపి,అధికారుల జాప్యంతో సమస్యలు తలెత్తిన అధికారులు ఇకపై సమస్యలు తలెత్తకుండా తమ పనులను సజావుగా చేయాలని మందలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితాలను చిన్నాభిన్నం చేసిన కరోనా కంటే ఎల్నినో ఎఫెక్ట్ ప్రమాదకరమన్నారు. దీనివల్ల వ్యవసాయం, ఆర్టికల్చర్,ఎలక్ట్రిసిటీ,మంచినీటిపై ప్రభావం పడుతుందన్నారు. రైతులు వర్షాధార పంటలపై కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు,ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సర్పంచులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక ద్వారా పల్లెల ప్రగతికి పెద్దపీట వేసిందన్నారు. జిల్లా సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జలసిరి,శానిటేషన్,వన మహోత్సవం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ ద్వార సొంత వనరులను సద్వినియోగం చేసుకుంటే గ్రామాలు మరింత పురోగతి సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఈ సమావేశంలో గ్రామలల్లో మిషన్ భగీరథ,విద్యుత్ సమస్యలపై సభలో అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఇంచార్జ్ ఎంపిడిఓ అరుంధతి,ఇంచార్జ్ ఎంపిఓ చక్రధర్ గౌడ్,హౌసింగ్ డిఇ సురేష్ సర్పంచులు కొమ్ము కృష్ణ,గడ్డల మంజుల యాదగిరి,గట్రు చౌహాన్,సి. మల్లేష్,రాజేశ్వరి శ్రీనివాస్,బుగ్గ సాలయ్య,జట్ట కుమార్,జెట్టా పాండు,జట్ట లావణ్య,కుమ్మరి కృష్ణ,ఉమ్మడి మండలల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్,మాజీ అధ్యక్షుడు జంగా నరసింహులు,ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై జీపీడీపీ సమావేశం

వెంకటాపురం జూలై 30 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా, వెంకటాపురం మండల పరిధిలోని విఆర్కే పురం గ్రామ పంచాయతీ లో గురువారం సర్పంచ్ డి.రమ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక 2026 -27 సంవత్సరానికి జీపీడీపీసమావేశం నిర్వహించారు. గ్రామా అభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసి చర్చించుకుని, ప్రణాళికలు తయారు చేసే ఒక ప్రత్యేక సమావేశం. గ్రామానికి సంభందించిన పనులు,ఇతర అభివృద్ధి ప్రణాళికల పై నిర్ణయాలు తీసుకోవడం, గ్రామంలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి వంటి పనులను గుర్తించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిడెంనరేష్ బాబు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## రాంలీలా మైదానాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

-బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- సూరారం కాలనీ రాంలీలా మైదానం నూతన కమిటీ సభ్యుల వినతి
- నిరుపయోగంగా ఉన్న బోరుకు మోటారు బిగించి విద్యుత్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి
- నూతన కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి ఎమ్మెల్యే శాలువాతో సన్మానం
- ప్రజలకు ఉపయోగపడే సాంస్కృతిక వేదికల అభివృద్ధికి పూర్తి సహకారం
- కమిటీ సభ్యుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ
- ఈ సమావేశంలో పాల్గొన్న పలు కమిటీ సభ్యులు, నాయకులు

కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): ప్రజలకు, ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పండుగల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న సూరారం కాలనీలోని శ్రీ రాంలీలా మైదానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. 130వ డివిజన్ సుభాష్‌నగర్ పరిధిలోని శ్రీ రాంలీలా మైదానం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వారాల వినోద్ ఆధ్వర్యంలో గురువారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైదానంలో నిరుపయోగంగా ఉన్న బోరుకు మోటారు బిగించి, విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమస్యను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు కొట్టె రవి, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ రవిలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే రాంలీలా మైదానాలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికలుగా నిలుస్తున్నాయని, అలాంటి ప్రదేశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ధారం సాయికుమార్, మాణిక్యరెడ్డి, జాయింట్ కార్యదర్శులు మాసిరెడ్డి, శ్రీనివాస్, కార్యదర్శులు లక్ష్మణ్, గోవిందప్ప, నిర్వహణ కార్యదర్శులు శ్రావణ్ కుమార్, వీరన్న, భాస్కర్ రెడ్డి, సభ్యుడు రంగారావుతో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలి...

**- జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి మల్లయ్య**

కుకునూరుపల్లి, జులై 30,విజన్ ఆంధ్ర : గ్రామాల అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో ముఖ్యమని జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి మల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ శాఖల పనితీరు పట్ల సమీక్ష నిర్వహించారు. ఎల్నినో ప్రభావం ఎక్కువ ఉన్నందున తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపే రైతు మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారి తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్ అలీ, తహసీల్దార్ వేణుగోపాల్, కొండపాక మార్కెట్ కమిటి చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఎంఏఓ గోవింద రాజు, ఎంఈఓ బచ్చలి సత్తయ్య, సర్పంచ్ లు తూం శ్రీకాంత్ రెడ్డి, సంపత్ యాదవ్, దమ్మక్కపల్లి కర్ణాకర్, రమేష్ గౌడ్, చింతల శిల్ప, పిట్ల మంజుల, రెడ్డమైన రాధిక, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ వెంకటేష్**



సదాశివపేట :విజన్ ఆంధ్ర : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సదాశివపేట పట్టణ మండల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సదాశివపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. వాగులు, వంకలు, చెరువులు, వరదనీటి ప్రవాహాల వద్దకు ఎవరూ వెళ్లవద్దని సూచించారు. సెల్ఫీలు తీయడం, స్నానం చేయడం, చేపల వేటకు వెళ్లడం, వరదనీటిని దాటే ప్రయత్నాలు చేయడం ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు.వర్షాలకు తడిసిపోయిన పాత మట్టి ఇండ్లు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. గోడల్లో పగుళ్లు, పైకప్పు నుంచి నీరు కారడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ఇళ్లను ఖాళీ చేయాలని తెలిపారు.వర్షాల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున తెగిన తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ఉపయోగించవద్దని సూచించారు.వరద ముప్పు, ఇల్లు కూలే ప్రమాదం, విద్యుత్ తీగలు తెగిపడటం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే డయల్--100కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యమని, ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకటేష్ పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ స్పందన

**- భారీ వర్షాలతో తెగిపోయిన రోడ్డును పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు**

మంగపేట, విజన్ ఆంధ్ర జులై 30 : మంగపేట మండలం లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రకృతి విపత్తుల సమయంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా ఉ శిశు సంక్షేమ, గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖల మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం శనగకుంట, నర్సింహసాగర్ గ్రామాలలో పర్యటించారు.

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నర్సింహసాగర్ పీఆర్ రోడ్డు మార్గం ద్వారా శనగకుంట గ్రామానికి వెళ్లే దారిలో నిర్మాణంలో ఉన్న వంతెన ప్రక్కన రహదారి తెగిపోయి రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని, సంబంధిత పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు తక్షణమే సమాచారం అందించారు.ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అత్యవసర మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి, తాత్కాలిక రహదారి సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని అధికారులను కోరారు. ప్రజా సమస్యల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని సూచించారు.

అనంతరం నర్సింహసాగర్ గ్రామంలోని ఐటీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న బాధితులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, భారీ వర్షాల కారణంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించడం కాంగ్రెస్ పార్టీ నాయకుల బాధ్యత" అని చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బాధితులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటన్నింటినీ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్ దృష్టికి నేరుగా తీసుకెళ్లి, తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలని సూచించారు.



ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధత. మంగపేట మండల ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాము అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు గాదె శ్రావణ్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, జిల్లా నాయకులు మాసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, జిల్లా నాయకులు కాటెబోయిన నరసింహారావు, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ యర్రంగారి సురేష్, అన్నాల వెంకన్న, దోమల నరేందర్, సాయిరీ సత్యం, మండల మీడియా ఇంచార్జ్ బసారికారి నాగార్జున్, మండల నాయకులు గూడూరు రంజిత్, బొడ్డు సుధాకర్, బోదెబోయిన హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్రమశిక్షణకు కొత్త బాట

## - మగ్ధుంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 'సెల్ఫ్ అటెండెన్స్'కు మంచి స్పందన

## - ఆలస్యానికి చెక్.. హాజరుకు ప్రోత్సాహం



నంగునూరు మండలం జూలై 30 విజన్ ఆంధ్ర : "ఈ రోజు నా ఫొటో దగ్గర 'పీ' కనిపించాలి" అనే ఆలోచనతో పిల్లలు బడికి పరుగులు తీస్తున్నారు. తరగతి గది గోడపై వేలాడుతున్న ఓ సాధారణ బోర్డు ఇప్పుడు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతోంది.
మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ముప్పి రాజయ్య రూపొందించిన 'సెల్ఫ్ అటెండెన్స్' బోర్డు విద్యార్థులలో ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తోంది. అగ్గిపెట్టెలు, ఫొటోలు, 'పీ'--'ఏ' అక్షరాలతో రూపొందించిన ఈ వ్యవస్థ విద్యార్థుల హాజరును ప్రత్యక్షంగా ప్రదర్శిస్తోంది. హాజరైన విద్యార్థి తన అగ్గిపెట్టెను తెరిచి 'పీ' కనిపించేలా చేస్తాడు. గైర్హాజరైన విద్యార్థి వద్ద 'ఏ' అలాగే ఉంటుంది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సైతం హాజరు స్థితిని సులభంగా తెలుసుకునే అవకాశం కలుగుతోంది.

- స్వయంగా హాజరు వేసుకున్నాం
- మంత్రి కృతిక, అరవ తరగతి విద్యార్థిని

"ప్రతి రోజూ స్వయంగా హాజరు వేసుకోవడం ఆనందంగా ఉంది. హాజరు బోర్డుపై మా ఫోటో మీద హాజరు కనిపించడం గర్వంగా ఉంటుంది. అందుకే సెలవు పెట్టకుండా బడికి రావాలని అనిపిస్తుంది."

- పిల్లల్లో బడి పట్ల ఆసక్తి కల్పించాలని...
- ముప్పి రాజయ్య:

"హాజరు నవోదు ప్రక్రియను పిల్లలకు ఆసక్తికరంగా మార్చాలనుకున్నాను. పిల్లలు సమయపాలన పాటిస్తూ క్రమ తప్పకుండా బడికి వస్తుండడంతో స్ఫూర్తి కలిగించింది. ఈ హాజరు విధానం విజయవంతమైంది.

- మామూలు వస్తువులతో..."
- దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు

మా పాఠశాలలో ఆరవ తరగతి ఉపాధ్యాయుడు ముప్పి రాజయ్య వినూత్నంగా ఆలోచించి రూపొందించిన హాజరు విధానంతో విద్యార్థుల్లో సమయ పాలన, క్రమశిక్షణ పెరిగింది. సాధారణ వస్తువులతో అసాధారణ ఫలితాలు సాధించవచ్చని ఈ ఆవిష్కరణ నిరూపించింది. హాజరు పెరగడం సంతోషకరం."

# ఆహారం వండే సమయంలో పరిశుభ్రతను పాటించాలి

కంల్కచర్ల, జులై, 30 (విజన్ ఆంధ్ర) : ఆహారం వండే సమయంలో పరిశుభ్రతను పాటించాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. బండవెల్కిచర్ల గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత చాలా ముఖ్యం అన్నారు. మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. చేతులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మూడు రోజుల పాటు అనారోగ్యంతో ఉంటే వెంటనే ఆసుపత్రికి పంపించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వరలక్ష్మీ, ఏఎన్ఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాలు దాటిన పూర్తికాని గ్రంథాలయ భవనం

## - త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి

## - హుస్నాబాద్ బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నూతన గ్రంథాలయం నాలుగు సంవత్సరాలు గడిచిన పూర్తి కాదా అని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపాలిటీలో గ్రంథాలయంను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు హయాంలో ఎంపీడీవో ఆఫీస్ వెనుక భాగంలో నూతన గ్రంథాలయం నిర్మించేందుకు స్థలం,యాభై లక్షల వరకు నిధులు కేటాయించడం జరిగిందని,ఈ నిధులతో పూర్తి స్థాయిలో నిర్మాణం జరగక అసంపూర్తిగా ఉన్నదన్నారు.టాయిలెట్లు ,ఫెన్సింగ్ ఫర్నిచర్ ,కరెంటు వైరింగ్ కొరకు గతంలో రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇక్కడికి వచ్చినప్పుడు అఖిలపక్ష పార్టీలు ఇంకా ముప్పై లక్షల రూపాయల నిధులు కేటాయించి కోరడం జరిగిందన్నారు. మొన్నటి వరకు ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపూర్తిగా ఉన్న గ్రంథాలయంకు ముప్పై లక్షల రూపాయల నిధులు వచ్చాయని చెప్పారని,ఇంకా అద్దె భవనంలోనే కొనసాగుతుందన్నారు.రిటైర్డ్ విశ్రాంత భవనంలో కొనసాగుతున్న తాత్కాలిక గ్రంథాలయంలోకి చదువుకొనటానికి వచ్చిన విద్యార్థుల పట్ల ఆసహనం వ్యక్తం చేస్తున్నట్లు పలువురు బాధపడుతున్నారు. ఆనాడు సంవత్సరంలోపే కొత్త గ్రంథాలయ భవనం నిర్మిస్తామని చెప్పి గతంలో రిటైర్డ్ విశ్రాంత భవనంలోకి తాత్కాలికంగా గ్రంథాలయమును తీసుకుని రావడం జరిగిందని,వందల కోట్ల అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడే నూతన భవనం అందుబాటులోకి ఎప్పుడు తెస్తారని బిఎస్పి పార్టీ పక్షాన ప్రశ్నించారు.అదేవిధంగా పాఠశాలల్లో 40 రోజులు గడిచిన ఇప్పటికి విద్యార్థులకు యూనిఫాంలు కూడా అందివ్వకపోవడంతో పాత డ్రెస్సులతోనే పాఠశాలలకు రావడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు డేగల వెంకటేష్, వెల్పుల రాజు, ఎలగందుల శంకర్, మారపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురంలో రూ.1.08 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

-కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా పనుల ప్రారంభం
-సీఎంసీ స్పెషల్ ఫండ్ ద్వారా రూ.40 లక్షలు, రూ.68 లక్షల నిధుల మంజూరు
- ఏ, డీ, ఎం, డబ్ల్యూ, ఎక్స్ బ్లాక్‌లతో పాటు ఫేజ్--2లో అభివృద్ధి పనులు
-నాణ్యమైన మౌలిక సదుపాయాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : కొలన్ హన్మంత్ రెడ్డి
- ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్న కాంగ్రెస్ ఇంచార్జ్
-నిధుల మంజూరుకు హన్మంత్ రెడ్డికి కాలనీవాసులు, వెల్ఫేర్ సొసైటీ సభ్యుల కృతజ్ఞతలు



కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 277వ డివిజన్ మహాదేవపురం కాలనీలో రూ. 1.08 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఘనంగా శ్రీకారం చుట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సీఎంసీ స్పెషల్ ఫండ్ ద్వారా రూ. 40 లక్షలు, రూ. 68 లక్షలు కలిపి మొత్తం రూ. 1.08 కోట్ల నిధులు మంజూరుకాగా, ఈ నిధులతో మహాదేవపురం కాలనీలోని ఏ, డీ, ఎం, డబ్ల్యూ, ఎక్స్ బ్లాక్‌లతో పాటు ఫేజ్--2 పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి కాలనీ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. మహాదేవపురం కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని సీసీ రోడ్ల నిర్మాణానికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయించడంపై కాలనీవాసులు, మహాదేవపురం కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కొలన్ హన్మంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 277వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, మహాదేవపురం కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కే. వెంకటరెడ్డి, ప్రసాద్, రాంచందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, దిలీప్, రాజమహేంద్ర, మల్లారెడ్డి, జాంగా రెడ్డి, శివ రెడ్డి, రాంచందర్ (ఎస్ఐ), సంతోష్, రంజిత్, వెంకటేష్, సురేష్, చావా శ్రీనివాస్, వీరయ్య, ప్రభాకర్, అనిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, చర్చి పాస్టర్లు, కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం.. పొంగి పొర్లిన వాగులు

## - నిలిచిన రాకపోకలు..

## - అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు

గాదిగూడ, జులై 30(విజన్ ఆంధ్ర): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నార్నూర్,గాదిగూడ మండలాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించింది. వాగులు,కల్వర్టుల పై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నార్నూర్ మండలంలోని ఖడ్కి, దుప్పాపూర్ గ్రామాల సమీపంలో ప్రధాన రోడ్డుపై ఉన్న కల్వర్టు పైనుంచి భారీగా వరద నీరు ప్రవహించడంతో నార్నూర్ నుంచి లోకారి (కే), గాదిగూడ మీదుగా మహారాష్ట్ర ఎల్లాపూర్ ,జీవితి, కోర్పనా వంటి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో వాహనాచోదకులు తీవ్ర ఇబ్బందిపడ్డారు.గాదిగూడ మండలంలోని ధాబా (బి) కట్టగూడ,గ్రామములతో రోడ్డుపై నుంచి భారీగా వరద నీరు ప్రవహించింది. అర్జుని మారుగూడ ,కునికాసా కొలంగూడ.నార్నూరు మండలంలోని మల్లెంగి గ్రామ పంచాయతీ పరిధిలోని బారిక్ రావుగూడ, మాదాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చిత్తగూడా గ్రామాలలో వాగులు పొంగి పొర్లాడంతో గ్రామాలు భావ్య ప్రపంచానికి దూరంగా ఉన్నాయి. ఇటువంటి నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ కల్పించారు. నార్నూర్, గాదిగూడ ఎస్సైలు శ్రీ సాయి, రమ్యల ఆధ్వర్యంలో పోలీసులు వరద ప్రభావం అధికంగా ఉన్నచోట్ల పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని అధికారులు సూచిస్తున్నారు. వర్షంలో వాగులు దాటి సాహసం చేయవద్దని , ఇలా నుంచి బయటకు రావద్దని అధికారులు కోరుతున్నారు. నార్నూర్, గాదిగూడ ఎంపీడీవోలు పుల్లారావు, శ్రీనివాసులు ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం చేస్తూ ప్రజలకు సమన్వయంతో పని చేస్తున్నారు.

## వాగు ఉద్ధృతి.. రాంనగర్ రహదారి మూసివేత
## భద్రత కోసం రాకపోకలు నిలిపివేత..

బెల్లంపల్లి జులై 30 విజన్ ఆంధ్ర : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో బెల్లంపల్లి పట్టణం లోని రాంనగర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వాగుపై ఉన్న రహదారిపై రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. స్థానిక కౌన్సిలర్ బేతి శ్రావణ్ మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి వెంటనే భద్రతా చర్యలు చేపట్టించారు. వాగు రహదారికి ఇరువైపులా భారీ ఇనుప కంచెలు ఏర్పాటు చేసి వాహనాలు, పాదచారులు వెళ్లకుండా పూర్తిగా మూసివేశారు. వాగు ప్రవాహం తగ్గే వరకు ఎవరూ ఆ మార్గాన్ని వినియోగించవద్దని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద నీటిలోకి దిగడం లేదా వాగు దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కౌన్సిలర్ బేతి శ్రావణ్ విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## హుస్నాబాద్ మండల ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శుల నియామకం

**దొంతరబోయిన రజిత,జాగిరి సాయికృష్ణ**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనబేరి సింగిరెడ్డి అమరులభవన్ లో నిర్వహించిన హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల మహా సభలో హుస్నాబాద్ మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా దొంతరబోయిన రజిత, జాగిరి సాయికృష్ణలను ఎన్నుకోవడం జరిగిందని ఏఐవైఎఫ్ జనగాం రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రయివేటు విద్యాసంస్థలలో హాస్పిటల్స్ లలో ఈ సమాజంలో రహస్యంగా చాప కింద నీరుల సహజవనరుల దోపిడీ మరియు పల్లెల్లో మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతుందన్నారు.విద్యార్థులను యువకులను మత్తుకు మాదక ద్రావ్యలకు అలవాటు కాకుండా వివిధ రూపాలలో మా ఏఐవైఎఫ్ పోరాటాలు నిర్మిస్తామని తెలియజేశారు.అదేవిధంగా ఈ ఎన్నికకు సహకరించి ఏఐవైఎఫ్ మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సహచర నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికకు ప్రత్యక్ష కృషి చేసిన సీపీఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డికీ ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణకి,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్ కీ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ కి, బిచ్చాల శ్రీనివాస్, మరియు మండల మహా సభలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయంపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సాదాబైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- గ్రామాల రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- ఎలక్టోరల్ ఎన్రోల్మెంట్ (ఎస్ఈఆర్) డిజిటలైజేషన్ గడువులోగా పూర్తి చేయాలి
- భూ భారతి పోర్టల్ సమస్యల పరిష్కారానికి కీలక సూచనలు
- ప్రజలకు వేగవంతమైన సేవలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



కుత్బుల్లాపూర్, జులై 30 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదాబైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు, గ్రామాల రీసర్వే, ఎలక్టోరల్ ఎన్రోల్మెంట్ (ఎస్ఈఆర్) ప్రక్రియల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. పెండింగ్‌కు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి సమగ్ర భూమి రికార్డుల పోర్టల్‌లో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గ్రామాల రీసర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు ఎలక్టోరల్ ఎన్రోల్మెంట్ (ఎస్ఈఆర్) ప్రక్రియలో భాగమైన డిజిటలైజేషన్‌ను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్‌తో పాటు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవలకు ముథోల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్ అండ



ముధోల్ :జులై 30:విజన్ ఆంధ్ర : ప్రజా సేవే తన లక్ష్యమని భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రమైన ముథోల్ ప్రజలకు ఉచిత వాహన సేవ అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని మాజీ ఉప సర్పంచ్ సామాజిక కార్యకర్త గడ్డం సుభాష్ తెలిపారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం తనకు లభించిందని అదే సేవా స్ఫూర్తితో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన రోడ్డు ప్రమాదానికి గురైన గుండెపోటు, శ్వాస సంబంధిత సమస్యలు లేదా ఇతర అత్యవసర ఆరోగ్య పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందిస్తానని తెలిపారు. గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి వచ్చినా పగలు--రాత్రి అనే తేడా లేకుండా, అర్ధరాత్రి అయినా సరే తన సొంత వాహనంలో ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రికి లేదా అవసరమైన వైద్య కేంద్రానికి ఉచితంగా తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. భారీ వర్షాల కారణంగా రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మానవ సేవే మహోన్నతమైన సేవ అనే భావనతో అత్యవసర సమయంలో ప్రజలకు అండగా నిలిచి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో వారికి తోడుగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని, గతంలో ఎలా ప్రజలకు అండగా నిలిచానో ఇప్పుడు కూడా అదే సేవా నిబద్ధతతో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు సంకోచించకుండా పగలైనా, రాత్రైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రతి పౌరుడు దేశ సమైక్యతను కాపాడాలి

- దేశభక్తి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ జులై 30:( విజన్ ఆంధ్ర) : దేశ సమైక్యత, సౌభ్రాతత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపునిచ్చారు. పరాయి దేశంతో పోరాడి ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నమని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య విద్యార్థులకు సూచించారు..అలాంటి దేశ సమైక్యత, సమగ్రత, సౌభ్రాతత్వాన్ని ఐక్యతను చాటి చెప్పే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీ స్పష్టం చేశారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశభక్తిపై అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య, వయోజన విద్య ఉపసంచాలకులు. పురుషోత్తం పాల్గొన్నారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలు పోరాటాల ద్వారా పరాయి దేశంతో పోరాడి మనం స్వాతంత్రాన్ని సాధించుకున్నామని వెల్లడించారు.దేశ సమైక్యత, సౌభ్రాతత్వం,ఐక్యత ప్రపంచ నలుమూలల చాటి చెప్పే బాధ్యత నేటి యువతతో పాటు చిన్న పెద్ద ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.. అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనిషి మేధస్సుకు కాదని ఇక్కడున్న దివ్యాంగ విద్యార్థులు నిదర్శనమన్నారు.. ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని చెప్పారు. తమ పోలీస్ శాఖ తరపున సైతం తమ అంత బాధ్యతగా సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ వారిని ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.. అయితే అంధ మానసిక దివ్యాంగ విద్యార్థులు అయినప్పటికీ వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను పాటలను విన్న పోలీస్ కమిషనర్ వారిని అభినందించారు.. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్విజ్, చిత్రలేఖనం, ఇతర పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ దివ్యంగ విద్యార్థుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.. ఒక ఆశయంతో ముందుకు సాగుతూ దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో జిల్లా, రాష్ట్ర , జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు సాధించి జిల్లాను జాతీయస్థాయిలో నిలిపారని తెలిపారు.. అలాగే దేశ స్వాతంత్రాన్ని పురస్కరించుకొని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు,వారి ప్రాణ త్యాగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు... అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ప్రతి ఒక్కరిని శాలువలు , జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు...ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం , 42 వ డివిజన్ కార్పొరేటర్ బెల్లల్ శశాంక్ రెడ్డి, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు దారం గంగాధర్, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాఠశాలల సిబ్బంది అంద విద్యార్థులు, మానసిక వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# వాగు ఉధృతి.. రాంనగర్ రహదారి మూసివేత

## - భద్రత కోసం రాకపోకలు నిలిపివేత..

బెల్లంపల్లి జులై 30 విజన్ ఆంధ్ర : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో బెల్లంపల్లి పట్టణం లోని రాంనగర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వాగుపై ఉన్న రహదారిపై రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. స్థానిక కౌన్సిలర్ బేతి శ్రావణ్ మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి వెంటనే భద్రతా చర్యలు చేపట్టించారు.

వాగు రహదారికి ఇరువైపులా భారీ ఇనుప కంచెలు ఏర్పాటు చేసి వాహనాలు, పాదచారులు వెళ్లకుండా పూర్తిగా మూసివేశారు. వాగు ప్రవాహం తగ్గే వరకు ఎవరూ ఆ మార్గాన్ని వినియోగించవద్దని అధికారులు స్పష్టం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద నీటిలోకి దిగడం లేదా వాగు దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కౌన్సిలర్ బేతి శ్రావణ్ విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్



మల్హర్, జులై 30 విజన్ ఆంధ్ర : మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్ఐ పి. మహేందర్ కుమార్ సూచించారు. వర్షాల కారణంగా మానేరు నది, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున మత్స్యకారులు, పశువుల కాపరులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని, నదులు, చెరువుల వద్ద ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవద్దని హెచ్చరించారు. పాడుబడిన, ప్రమాదకరంగా ఉన్న ఇళ్లలో నివసించే వారు వెంటనే వాటి నుండి బయటకు రావాలని పేర్కొన్నారు. అలాగే తడిచిన విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100కు కాల్ చేయాలని కోరారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీజేపీ నేతల క్షేత్రస్థాయి పరిశీలన

పరిగి, జులై 30(విజన్ ఆంధ్ర ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువారం మండల ప్రవాస్ అభియాన్ సందర్భంగా దోమ మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్, అయినాపూర్, గుండాల్ గ్రామాల్లో బీజేపీ నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. బీజేపీ దోమ మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల యాదయ్య, పార్టీ బిఎల్ఎలు సంజీవ్, హరీష్, గణేష్, శివకుమార్, శ్రీధర్ గౌడ్‌లు సంబంధిత బిఎల్వోలతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా బిఎల్వోలతో సమగ్రంగా చర్చించిన నాయకులు, ఓటరు జాబితా సవరణను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైతే సవరణలు, మార్పులు, చేర్పులు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు కొత్త వెలుగు.. 21 మందికి ఉపాధి అవకాశాలు

## - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భరోసా..

## - "నైపుణ్యమే మీ బలం, అవకాశమే మీ భవిష్యత్తు"...



ఉమ్మడి పాలమూరు బ్యూరో,జులై 29, (విజన్ ఆంధ్ర) : ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ఐక్యత ఫౌండేషన్ పెద్ద ఊరటనిచ్చింది. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు వేస్తూ నిర్వహించిన జాబ్ డ్రైవ్ - ఇంటర్వ్యూ కార్యక్రమం యువతలో కొత్త ఆశలు నింపింది. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు & టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై యువతతో ముచ్చటించారు.

"ఈరోజు మీ ముందున్న ప్రతి అవకాశాన్ని చేజార్చుకోవద్దు. నైపుణ్యాన్ని పెంచుకోండి. కష్టపడండి. రేపటి భారతం మీ చేతుల్లో ఉంది" అని రాఘవేందర్ రెడ్డి యువతకు స్ఫూర్తినిచ్చారు. "యువతకు ఉద్యోగం ఇస్తే ఒక కుటుంబానికి భరోసా వస్తుంది. ఒక సమాజం బాగుపడుతుంది" అంటూ ఫౌండేషన్ లక్ష్యాన్ని వివరించారు.

గ్రామాల నుంచి వచ్చిన యువత

నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి యువత ఈ ఇంటర్వ్యూలకు తరలివచ్చారు. కల్వకుర్తి నుంచి 7 మంది, ఆమనగల్ నుంచి 4 మంది, తలకొండపల్లి నుంచి 5 మంది, కడ్తాల్ నుంచి 5 మంది కలిపి మొత్తం 21 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఇంటర్వ్యూలను వీర, శ్రీనివాస్ లాంటి కంపెనీ ప్రతినిధులు నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యువతకు అన్ని విధాలా సహాయం అందించారు. ఇంటర్వ్యూ హాల్ మొత్తం ఆశ, ఆత్మవిశ్వాసంతో నిండిపోయింది. "ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం. ప్రతి యువత చేతిలో ఉద్యోగం ఉండాలన్నదే మా కల" అని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కల్వకుర్తి యువతకు ఉపాధి మార్గం చూపడమే కాకుండా, "మనమూ సాధించగలం" అనే నమ్మకాన్ని ఇచ్చింది.

# కోట కూలి ఎద్దు, ఆవు దూడ, మేక మృతి



## -ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని TAGS డిమాండ్

గాదిగూడ, జులై 30(విజన్ ఆంధ్ర):ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం పిప్రి గ్రామపంచాయతీ పరిధిలో కురిసిన భారీ వర్షాలు ఓ పీవీటీజీ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టాయి.ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పాత కోట (పశువుల కొట్టం) కూలిపోవడంతో పిప్రి కొలంగూడ గ్రామానికి చెందిన పీవీటీజీ రైతు కొడప మారుకు చెందిన ఒక ఎద్దు, ఒక ఆవు దూడ, ఒక మేక అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ ఘటనతో కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది.వ్యవసాయం,పశుపోషణే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఈ కుటుంబానికి పశువుల మృతి పెద్ద దెబ్బగా మారింది.ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన పీవీటీజీ కుటుంబం జీవనోపాధి సంక్షోభంలో పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం టిఏజిఎస్ జిల్లా అధికారులు వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించి,నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. పశువుల మృతితో కుటుంబ జీవనోపాధి దెబ్బతిన్నందున ప్రత్యేక సహాయ ప్యాకేజీ అందించాలని కూడా కోరింది.అంతేకాకుండా వర్షాకాలంలో శిథిలావస్థలో ఉన్న కోటలు,పశువుల కొట్టాలు,ప్రమాదకర ఇళ్లను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని,అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.భారీ వర్షాల నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# హుస్నాబాద్ మండల ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శుల నియామకం

## - దొంతరబోయిన రజిత,జాగిరి సాయికృష్ణ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనబేరి సింగిరెడ్డి అమరులభవన్ లో నిర్వహించిన హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల మహా సభలో హుస్నాబాద్ మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా దొంతరబోయిన రజిత, జాగిరి సాయికృష్ణలను ఎన్నుకోవడం జరిగిందని ఏఐవైఎఫ్ జనగాం రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రయివేటు విద్యాసంస్థల్లో హాస్పిటల్స్ లలో ఈ సమాజంలో రహస్యంగా చాప కింద నీరుల సహజవనరుల దోపిడీ మరియు పల్లెల్లో మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతుందన్నారు.విద్యార్థులను యువకులను మత్తుకు మాదక ద్రావ్యలకు అలవాటు కాకుండా వివిధ రూపాలలో మా ఏఐవైఎఫ్ పోరాటాలు నిర్మిస్తామని తెలియజేశారు.అదేవిధంగా ఈ ఎన్నికకు సహకరించి ఏఐవైఎఫ్ మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సహచర నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికకు ప్రత్యేక కృషి చేసిన సీపీఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డికి ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణకి,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్ కి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ కి, బిచ్చాల శ్రీనివాస్, మరియు మండల మహా సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# అత్యవసర సేవలకు ముథోల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్ అండ

ముథోల్ :జులై 30:విజన్ ఆంధ్ర : ప్రజా సేవే తన లక్ష్యమని భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రమైన ముథోల్ ప్రజలకు ఉచిత వాహన సేవ అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని మాజీ ఉప సర్పంచ్ సామాజిక కార్యకర్త గడ్డం సుభాష్ తెలిపారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం తనకు లభించిందని అదే సేవా స్ఫూర్తితో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన రోడ్డు ప్రమాదానికి గురైన గుండెపోటు, శ్వాస సంబంధిత సమస్యలు లేదా ఇతర అత్యవసర ఆరోగ్య పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందిస్తానని తెలిపారు. గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి వచ్చినా పగలు--రాత్రి అనే తేడా లేకుండా, అర్ధరాత్రి అయినా సరే తన సొంత వాహనంలో భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి లేదా అవసరమైన వైద్య కేంద్రానికి ఉచితంగా తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. భారీ వర్షాల కారణంగా రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మానవత్వమే మహోన్నతమైన సేవ అనే భావనతో అత్యవసర సమయంలో ప్రజలకు అండగా నిలిచి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

ప్రజలకు అవసరమైన సమయంలో వారికి తోడుగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని, గతంలో ఎలా ప్రజలకు అండగా నిలిచానో ఇప్పుడు కూడా అదే సేవా నిబద్ధతతో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు సంకోచించకుండా పగలైనా, రాత్రైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు.

## జాతికుంట చెరువును పరిశీలించిన చైర్‌పర్సన్

**- వరద ముప్పు నివారణకు నీటి మళ్లింపు..**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

బెల్లంపల్లి జులై 30 విజన్ ఆంధ్ర : భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణం రడగంబాల బస్తిలోని జాతికుంట చెరువును బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, రూరల్ సీఐ హనోక్కు రువారం పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులో భారీగా వరదనీరు చేరడంతో పరిసర ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఏర్పడిందని గుర్తించారు. పూడిక కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో మున్సిపల్ సిబ్బందితో చెరువుకు మరోవైపు గండి కొట్టి వరదనీటిని మళ్లించే చర్యలు చేపట్టారు. జాతికుంట చెరువు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా చెరువు వద్దకు వెళ్లవద్దని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని చైర్‌పర్సన్ సూచించారు. పరిశీలనలో ,నాయకులు దావ రమేష్, కంకటి శ్రీనివాస్ , 2 టౌన్ ఎస్ఐ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## "పునరావాస కేంద్రం ఏర్పాటు"

మందమర్రి, జూలై 30 (విజన్ ఆంధ్ర) : శిథిలావస్థలో ఉన్న ఇంటి యజమానులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియం యోగా హాల్ కేటాయించామన్నారు. అలాగే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా అపార్ట్మెంట్,కమర్షియల్ బిల్డింగ్స్,సెల్లార్స్,లోతట్టు ప్రాంతాలలో ఉన్నటువంటి ఇంటి యజమానులు తమ కరెంటు మీటర్లు,వైర్లను మొదటి ఫ్లోర్ కు మార్చుకోవాలని సూచించారు. పై నిబంధనలను ఉల్లంఘించిన వారిపై మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ప్రత్యమ్నాయ మార్గం వెంటనే ఏర్పాటు చేయండి

**-భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

వాజేడు,జూలై30(విజన్ ఆంధ్ర):చీకుపల్లి, పెద్ద గొల్లగూడెం గ్రామాల మధ్య ఉన్న ఇసుక వాగు వంతెన నిర్మాణంలో ఉన్నందున అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇసుక వాగులోకి వరద నీరు భారీగా చేరడంతో అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయి సుమారు 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, వత్సవాయి జగన్నాథరాజును ఇసుక వాగు వద్దకు గురువారం పంపించి, ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణతో ఫోన్ లో మాట్లాడారు. ప్రజలకు ప్రయాణ సౌకర్యం పునరుద్ధరించడానికి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్పందించిన ప్రాజెక్టు మేనేజర్ శుక్రవారం మధ్యాహ్నం సమయంలోపు మార్గం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై జక్కుల సతీష్ పాల్గొన్నారు

## అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలి: -ఎమ్మెల్యే నాగరాజు...

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామ సర్పంచులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. మండలంలో అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు, సభ్యులతో కలిసి సమగ్రంగా చర్చించారు. మౌలిక సదుపాయాల కల్పన సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో విద్య,వైద్యం,వ్యవసాయానికి మొదటి ప్రాధాన్య ఇస్తూ ప్రజలకు అధికారులు,ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి మైనింగ్ స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్,డీపీఓ కల్పన,ఎంపీడీఓ,ఎమ్మార్వో, ఎంపీఓ,సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఓపీఎస్.. తెలంగాణలో సుప్రీంకోర్టుకు ఎస్ఎల్పీ!

**– హైకోర్టు తీర్పు అమలు చేసి 400 మంది వృత్తి విద్య ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి**

**– సీపీఎస్ రద్దు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి**

**– ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి**

అక్కన్నపేట, జూలై 30 (విజన్ ఆంధ్ర) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన వృత్తి విద్య ఉపాధ్యాయుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ఓపీఎస్ అమలుకు నిర్ణయం తీసుకోగా, తెలంగాణ ప్రభుత్వం మాత్రం హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేయడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బోయిన శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 1984 నుంచి 1993 వరకు డీఎస్సీ ద్వారా ఎంపికైన వృత్తి విద్య ఉపాధ్యాయులను నోటిఫికేషన్ తేదీని ప్రామాణికంగా తీసుకుని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57, 58 మెమోలను పరిగణనలోకి తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సుమారు 400 మంది వృత్తి విద్య ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తింపజేయాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం అన్యాయమని విమర్శించారు. న్యాయంగా దక్కాల్సిన హక్కు కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న ఉపాధ్యాయులను మరోసారి న్యాయస్థానాల చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించడం వారి పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు.

ఒకే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులు రాష్ట్ర విభజన కారణంగా ఒకచోట ఓపీఎస్, మరోచోట సీపీఎస్ పరిధిలో ఉండిపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఎస్ఎల్పీని వెంటనే ఉపసంహరించుకుని, హైకోర్టు తీర్పును అమలు చేసి వృత్తి విద్య ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన సీపీఎస్ రద్దు హామీని అమలు చేసి, ఓపీఎస్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# చక్రియాల గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**- గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు**



చౌటకూర్, జూలై 30 విజన్ ఆంధ్ర :- చౌటకూర్ మండల పరిధిలోని చక్రియాల గ్రామంలో గురువారం గ్రామదేవతల బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు సిద్ధం చేసుకుని గ్రామదేవతలకు సమర్పించారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను శిరస్సున ధరించి గ్రామదేవతల ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు చప్పుళ్ళు, మేళతాళాల మధ్య బోనాల కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.గ్రామదేవతలకు బోనాలు సమర్పించి, ఊరి ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మవార్లను ప్రార్థించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**.. సురక్షితంగా ఉండాలి**

**- అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దు: ఎంపీడీవో కే. శంకర్**



చౌటకూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర) : వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు పాటించాలని చౌటకూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. శంకర్ సూచించారు. చౌటకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప అనవసరంగా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.వరద ప్రాంతాలకు వెళ్లొద్దు భారీ వర్షాలు కురిసే సమయంలో లోతట్టు ప్రాంతాలు, వరద నీరు నిలిచిన ప్రదేశాలకు వెళ్లకూడదని సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటేందుకు ఎలాంటి సాహసాలు చేయవద్దని హెచ్చరించారు.విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు ప్రజలు దూరంగా ఉండాలని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినట్లు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలిపాతబడిన భవనాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, బలహీనమైన గోడల సమీపంలో ప్రజలు నిలబడకూడదని ఎంపీడీవో సూచించారు. భారీ వర్షాల సమయంలో ఇలాంటి నిర్మాణాలు కూలిపోయే ప్రమాదం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి పిల్లలు వరద నీరు, చెరువులు, కాలువలు, వాగుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. వర్షపు నీటితో నిండిన ప్రాంతాల్లో పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని కోరారు.ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ, అధికారులు జారీ చేసే సూచనలను తప్పక పాటించాలని కే. శంకర్ కోరారు. ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అప్రమత్తంగా ఉండటం ద్వారా వర్షాకాలంలో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.అత్యవసర సమయంలో ఈ నంబర్లకు ఫోన్ చేయండి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 లేదా 112, వైద్య సహాయం కోసం 108, ఇతర అత్యవసర సహాయం కోసం 1077 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎంపీడీవో కే. శంకర్ సూచించారు.

# కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి




## ఘనంగా లయన్ డాక్టర్ జీ.బాబు రావు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

మెదక్ /రేగోడ్ జూలై 30(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ రేగోడ్ మంజీరా వారు గురువారం నాడు ప్రోగ్రాం చైపర్సన్ లయన్ ఎస్.దిగంబర్ రావు, రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎల్.పీర్యా నాయక్ ఆధ్వర్యంలో లయన్ డాక్టర్.బాబు రావు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టి పేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రోగ్రాం చైపర్సన్ లయన్ ఎస్.దిగంబర్ రావు మాట్లాడుతు లయన్స్ క్లబ్ ద్వారా సమాజంలో ఎన్నో సేవలు చేసి, పెద ప్రజలకు తానున్నని భరోసా కల్పిస్తున్న లయన్ డాక్టర్.బాబు రావు నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటు వారికీ సేవలను కొనియాడుతూ వారికీ రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ సంతోష్ రావు, కోశాధికారి లయన్ మఠం శివరాజ్ స్వామి,లయన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 11 మంది ఏ.ఎస్.ఐ లకు ఎస్.ఐలుగా పదోన్నతి

**అభినందించిన పోలీసు కమిషనర్ సాయి చైతన్య**

నిజామాబాద్ జూలై 30:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఏఎస్ఐలుగా విధులు నిర్వర్తిస్తున్న 11మందికి ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశానుసారముగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 11 మంది ఏ.ఎస్.ఐ లకు ఎస్.ఐలు గా ప్రమోషన్ లభించింది.

గత కొంతకాలంగా ఎస్సైలుగా పదోన్నతి కోసం ఎదురు చూస్తున్న ఏ. ఎస్.ఐ లకు ఎస్.ఐ లు గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన ఎస్సైలు పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతి పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. మహిళా పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ జాన్సన్,వేల్పూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ లు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఏ.ఎస్.ఐ, 2వ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై సాయిలు, 4వ టౌన్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ నాయక్ అలీ, ఏ.ఎస్.ఐ,1 వ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చిన్న గంగారం, నవీపేట్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ ఎస్. కే గఫర్, బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బాబురావు,జక్రన్ పల్లి పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ శంకర్, రుద్రూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రేణుకా దేవి లకు ఎస్ఐలుగా పదోన్నతి లభించింది.



**- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

నిజామాబాద్, జూలై 30 : (విజన్ ఆంధ్ర )ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉండాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఆయన అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి జిల్లాలో భారీ వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి అధికారులతో సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ఆటంకాలు ఏర్పడితే, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 220183 కు ఫోన్ చేసి సమాచారం తెలుపాలని ప్రజలకు సూచించారు. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్ద పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో, బాధ్యతాయుతంగా పని చేయాలని హితవు పలికారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు



తీసుకోవాలని, తాగునీటి సరఫరాకు, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న ప్రాంతాల మీదుగా రాకపోకలను ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్ళించాలన్నారు.

ఇదిలాఉండగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను జిల్లాలో పక్కాగా నిర్వహించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా సమగ్ర పరిశీలన చేయాలని అన్నారు. అదేసమయంలో డబుల్ ఓట్లు, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో డీఆర్ఓ గీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శిరిడి లో సోనూసూద్ తో కలిసి మధ్యాహ్న హారతిలో పాల్గొన్న కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్

**- సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు -**

**- ఆలయ అర్చకుల సన్మానం..**

ఉమ్మడి పాలమూరు బ్యూరో,జులై 30, (విజన్ ఆంధ్ర) : గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ బాలీవుడ్ నటుడు, సంఘసేవకుడు సోనూ సూద్ తో కలిసి కల్వకుర్తికి చెందిన కాంట్రాక్టర్ కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం షిరిడి సాయి బాబా ఆలయంలో జరిగిన మధ్యాహ్న హారతి కార్యక్రమంలో సోనూసూద్, శ్రీనివాస్ గౌడ్ ఇద్దరూ కలిసి పాల్గొన్నారు. కరోనా సమయంలో వేలాది మంది నిరాశ్రయులకు అండగా నిలిచి సేవలు అందించిన సోనూసూద్ ను శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మరియు పూజారులు ఇరువురిని సత్కరించారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. సాయి బాబా దర్శనంతో తమ జీవితాలు ధన్యమయ్యాయని ఇరువురూ తెలిపారు. "సేవయే భక్తి" అనే సిద్ధాంతంతో పనిచేస్తున్న సోనూసూద్ ను కలవడం గొప్ప అనుభవమని శ్రీనివాస్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. గురుపౌర్ణమి రోజున సాయి



సన్నిధిలో గడిపిన ఈ క్షణాలు జీవితంలో మరచిపోలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల నుంచి శ్రీశైలానికి భారీగా వరద.. 79 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

**- తుంగభద్రలోనూ వరద కొనసాగింపు**

**- నీటిమట్టాలు క్రమంగా పెరుగుదల...**

ఉమ్మడి పాలమూరు బ్యూరో,జులై 29, (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా, తుంగభద్ర పరివాహక ప్రాంతాల్లోని ప్రధాన జలాశయాలకు వరద పోటెత్తుతోంది.

శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్‌కు 79,403 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. అయితే అవుట్‌ఫ్లో మాత్రం ప్రస్తుతం నిల్ గా ఉంది. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 824.80 అడుగులకులి చేరుకుంది.

నీటి నిల్వ విషయానికి వస్తే పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం 44.60 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో ఇంకా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. వరద మరింత పెరిగితే గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

తుంగభద్రలోనూ వరద కొనసాగుతోంది

మరోవైపు తుంగభద్ర జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1609.21 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 14,950 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా,3680 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతోంది.

పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం 36.046 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వర్షాలు ఇదే విధంగా కొనసాగితే తుంగభద్ర నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

వరద నీటిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు...




## ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు పంట మార్పిడి చేయాలి

**- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.**

వెల్దండ జూలై 30 (విజన్ ఆంధ్ర) : రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సూచించారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన ఎల్ నినో ప్రభావం పై అవగాహన సదస్సు నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంట లను సాగు చేసుకోవాలని, తద్వారా పంట మార్పిడి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సులోచన, మండల వ్యవసాయాధికారి శోభ రాణి, ఏఈఓ రాజు, పంచాయతీ కార్యదర్శి గిరి, ఉప సర్పంచి బస్సమోని శ్రీనివాస్ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం, జలసిరి పై ప్రత్యేక గ్రామసభ...

వెల్దండ జూలై 30 (విజన్ ఆంధ్ర): వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఎల్ నినో ప్రభావం ,జలసిరి ,వర్షం నీటి పరిరక్షణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షాలు ఉంటాయని, ఆరుతడి పంటలైన ఉలవలు, సజ్జలు, కొర్రలు, మినుములు, కూరగాయలు, ఆకుకూరలు పండించాలన్నారు. పంట పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవాలని, ఎరువులను తక్కువ మోతాదులో వాడాలని నిగ్రాని సమితి ద్వారా రైతులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అజిలాపూర్ గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, నిగ్రాని సమితి సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా జాగ్రత్తలు పాటించాలి

**- మేజర్ గ్రామపంచాయతీ ఈఓ అన్వర్ ఆలీ**



ముధోల్:జూలై30:విజన్ ఆంధ్ర : ప్రజలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా జాగ్రత్తలు పాటించాలని మేజర్ గ్రామపంచాయతీ ఈఓ అన్వర్ ఆలీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయా కాలనీలో స్తంభించిన వరద నీరు, చెత్త చెదరని గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శానిటేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు దృష్టిలో ఉంచుకొని అత్యవసర సమయాల్లో తప్ప ఇండ్లనుండి బయటకి వెళ్లరాదన్నారు. వాగులు, చెరువులు వద్దకు వెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ స్తంభాల వద్ద ఉండకూడదని సూచించారు. గ్రామంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేయాలని కోరారు.

# పౌర హక్కులు పరిరక్షించాలి..

**- చట్టాలపై అవగాహన ఉండాలి**

**- కొప్పునూర్ లో 'సివిల్ రైట్స్ డే' నిర్వహణ**

**- పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్, తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి**



చిన్నంబావి జూలై 30:(విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'సివిల్ రైట్స్ డే' (పౌర హక్కుల దినోత్సవం) పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ అగ్గన్న గారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు సంయుక్తంగా పాల్గొని గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

?ఈ సందర్భంగా ఉప ఇన్స్పెక్టర్ రామన్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో కుల వివక్షకు తావులేకుండా అందరూ సమరసతతో మెలగాలని పిలుపునిచ్చారు. కులం పేరుతో దూషించుకోవడం, వివక్ష చూపడం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.

?అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులు, మండల పంచాయతీ అధికారి రామస్వామి మాట్లాడారు. పౌర హక్కులు, చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూనే.. తమ తమ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, రెవెన్యూ మరియు గ్రామ అభివృద్ధి అంశాలపై సూచనలు చేశారు.

?ఈ కార్యక్రమంలో గ్రామీణ పోలీస్ అధికారి మహేశ్వర్, గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ) రాములమ్మ, రెవెన్యూ, పోలీస్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ కంగనా రనౌత్ ను అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ**



కొల్లాపూర్ జూలై 30 :(విజన్ ఆంధ్ర) : పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో కొల్లాపూర్ నియోజక వర్గ స్థాయి క్యా కార్యకర్తల సమావేశం టీ , నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం, బాల నరసింహ మాట్లాడుతూ, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజ్ పైన విద్యార్థులు యువకుల ఆధ్వర్యంలో జరిగిన మహత్తర ఉద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడినటువంటి బిజెపి పార్లమెంటు సభ్యురాలు కంగనా రనౌత్ ను వెంటనే అరెస్టు చేసి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని అదేవిధంగా రాముడు పేరుతో అధికారంలోకి వచ్చి రాముని గుడి యొక్క చెందాలను నిధులను దోచుకున్నటువంటి దొంగలు బిజెపి వారిని వారికి చిత్తశుద్ధి ఉంటే దేశ ప్రజలకు హిందువులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆగస్టు 6 నుండి 14 వరకు జాతీయ సమితి పిలుపులో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గం అంతా పాదయాత్రలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఒకటి రెండు తప్ప మిగతా ఏ పథకాలు కూడా అమలు కావడం లేదు కావున 6 గ్యారంటీల అమలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, యువతను ఉచిత హామీలు సంక్షేమ పథకాల పేరుతో ఏ విధంగా మోసం చేస్తున్నాయో ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వాలపై తిరుగుబాటు చేసే విధంగా ఈ పాదయాత్రలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు, బండి లక్ష్మీపతి, బిజ్జ శ్రీనివాసులు, కురుమయ్య,తన్నీరు మల్లయ్య, పెద్దకొత్తపల్లి మండలం మాజీ కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు సాయిలు,వెంకటస్వామి, రామకృష్ణ, లక్ష్మణస్వామి, బండి కృష్ణయ్య, పటేల్ రాముడు, మాషన్న, ఆంజనేయులు, సుదర్శన్ రెడ్డి, గణెన్న, నరసింహ, శివకృష్ణ, సంఘం కృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

నిజామాబాద్ జూలై, 30 : (విజన్ ఆంధ్ర )రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి డి.జి.పి. సి.వి.ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్ష పరిస్థితులు, చేపట్టవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా స్థాయిలో 24x7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని వరద ప్రభావిత ప్రాంతాలలో మోహరించి పూర్తి అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా సమాచార వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ జలాశయాలు, వాగులు, చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రహదారుల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా ర్యాపిడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచిస్తూ, "జీరో క్యాజువాలిటీస్" లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

డీ.జీ.పీ సీ.వీ.ఆనంద్ మాట్లాడుతూ, జిల్లా పోలీసు అధికారులు తప్పనిసరిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను అనుసరించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను మోహరించామని, అవసరమైన చోట ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా స్థాయిలో పోలీసు శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేసి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ గీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఎమ్మెల్యేతో ముఖాముఖి నిర్వహించాలి

అక్కన్నపేట, జూలై 30 (విజన్ ఆంధ్ర) : హుస్నాబాద్ శాసనసభ ఎన్నికలు జరిగి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌తో పత్రికా ప్రతినిధులు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించాలని, టీవీ మీడియా ఆధ్వర్యంలో ప్రత్యేక డిబేట్ ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ అభివృద్ధి కమిటీ చైర్మన్, కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి కోరారు.

గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రజలకు స్పష్టత కల్పించేందుకు మీడియా చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో టీవీ మీడియా ప్రత్యేక డిబేట్ నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిపితే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని కవ్వ వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యమ్నాయ మార్గం వెంటనే ఏర్పాటు చేయండి

**-భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

వాజేడు,జూలై30(విజన్ ఆంధ్ర):చీకుపల్లి, పెద్ద గొల్లగూడెం గ్రామాల మధ్య ఉన్న ఇసుక వాగు వంతెన నిర్మాణంలో ఉన్నందున అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇసుక వాగులోకి వరద నీరు భారీగా చేరడంతో అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయి సుమారు 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, వత్సవాయి జగన్నాథరాజును ఇసుక వాగు వద్దకు గురువారం పంపించి, ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణతో ఫోన్ లో మాట్లాడారు. ప్రజలకు ప్రమాణ సౌకర్యం పునరుద్ధరించడానికి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్పందించిన ప్రాజెక్టు మేనేజర్ శుక్రవారం మధ్యాహ్నం సమయంలోపు మార్గం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్టి జక్కుల సతీష్ పాల్గొన్నారు

# ఆటో కార్మికుల ఉనికిని గుర్తించాలి

**ఆగస్టు 1న నల్ల బ్యాడ్జీలతో నిరసనకు పిలుపు..**

**- హబీబ్ పాషా**

బెల్లంపల్లి, జూలై 30 విజన్ ఆంధ్ర : ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఈ ఏడాది సంబరాల దినంగా కాకుండా ఆటో కార్మికుల ఉనికిని, హక్కులను కాపాడుకునే పోరాట దినంగా నిర్వహించాలని తాండూర్ మండల్ ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా పిలుపునిచ్చారు.

తెలంగాణలో వేలాది మంది ఆటో కార్మికులు జీవనోపాధి కోసం శ్రమిస్తున్నప్పటికీ వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆటో కార్మికులంతా స్వచ్ఛందంగా చందాలు సమీకరించి భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఆటో కార్మికుల ఐక్యతను చాటుతూ ప్రభుత్వానికి గట్టి సందేశం పంపాల్సిన అవసరం ఉందన్నారు.

ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ఆగస్టు 1 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హబీబ్ పాషా పిలుపునిచ్చారు.

# ఏపీలో ఓపీఎస్.. తెలంగాణలో సుప్రీంకోర్టుకు ఎస్ఎల్‌పీ!

- హైకోర్టు తీర్పు అమలు చేసి 400 మంది వృత్తి విద్య ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి
- సీపీఎస్ రద్దు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి

అక్కన్నపేట, జూలై 30 (విజన్ ఆంధ్ర) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన వృత్తి విద్య ఉపాధ్యాయుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ఓపీఎస్ అమలుకు నిర్ణయం తీసుకోగా, తెలంగాణ ప్రభుత్వం మాత్రం హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేయడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బోయిన శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

1984 నుంచి 1993 వరకు డీఎస్సీ ద్వారా ఎంపికైన వృత్తి విద్య ఉపాధ్యాయులను నోటిఫికేషన్ తేదీని ప్రామాణికంగా తీసుకుని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57, 58 మెమోలను పరిగణనలోకి తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణలో సుమారు 400 మంది వృత్తి విద్య ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తింపజేయాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం అన్యాయమని విమర్శించారు. న్యాయంగా దక్కాల్సిన హక్కు కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న ఉపాధ్యాయులను మరోసారి న్యాయస్థానాల చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించడం వారి పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు.

ఒకే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులు రాష్ట్ర విభజన కారణంగా ఒకచోట ఓపీఎస్, మరోచోట సీపీఎస్ పరిధిలో ఉండిపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని వెంటనే ఉపసంహరించుకుని, హైకోర్టు తీర్పును అమలు చేసి వృత్తి విద్య ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన సీపీఎస్ రద్దు హామీని అమలు చేసి, ఓపీఎస్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# భూపాలపల్లి లో మద్యం సిండికేట్, విచ్చల విడిగా ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలే

**-వీధుల్లో నడవాలంటే మహిళలకు వణుకు**



భూపాలపల్లి జిల్లా జులై 30 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో మద్యం వ్యాపారాలు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న పట్టించుకున్న అధికారులు లేరనే చెప్పవచ్చు ఎందుకంటే ఎక్కడ పడితే అక్కడ మద్యం విక్రయిస్తున్న చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు జిల్లా కేంద్రంలో గుడి బడి అనే తేడా లేకుండా వాడల్లో ఇండ్లలో ఇండ్ల మధ్యలో మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఇది మాత్రం కనబడటం లేదా అని ప్రజలు అనుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించు కోవడం లో విఫలం చెందారు. కనీసం జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు చేసే విధంగా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అలాగే మహిళలు వృద్ధులు , చిన్నారులు రోడ్లపై వెళ్లాలంటే ఎక్కడ మద్యం విక్రయిస్తున్నారో అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని అలాగే ఎక్కువగా విద్యార్థులు మహిళలు రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి మద్యం సరఫరా చేసే ట్రాలీ లపై చర్యలు తీసుకొని శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- వంగ నర్సిరెడ్డి, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

నంగునూరు మండలం జూలై 30 విజన్ ఆంధ్ర : విద్యారంగంలో పేరుకు పోయిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. తపస్ నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వంగ నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు డీఏలను పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. మూడు సంవత్సరాలు గడిచినా పీఆర్సీపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. బదిలీలు, పదోన్నతుల అంశాలను నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దు చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ అమలు చేయడం లేదన్నారు.

లిఆగస్టు 1 ధర్నాకు మద్దతు కోరిన తపస్‌లి

తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి మాట్లాడుతూ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతర పోరాటం కొనసాగిస్తోందన్నారు. ఈ పోరాటంలో భాగంగా ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న భారీ ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తాంలి

తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ, సంఘం పట్ల ఉపాధ్యాయులు చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

సిద్దిపేట డివిజన్ కార్యదర్శి అనుముల వీరేశం మాట్లాడుతూ, సభ్యత్వ అభియాన్‌కు విశేష స్పందన లభించిందని తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గడీల శ్రీకాంత్, చంద్రకాంత్, శ్రీనివాస్ రెడ్డి, జి. వెంకటేశం, మునరాశి రాములు, మురళీధర్ రెడ్డి, పల్నాటి శ్రీనివాస్, పులుగుర్ల రాజేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, అనిల్ యాదవ్, గోవర్ధన్, పరశు రాములు, బాలకిషన్, సుమలత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్స్ సమావేశం...

బోధన్, జులై 30(విజన్ ఆంధ్ర) : బోధన్ సీనియర్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోషేషన్ ఆధ్వర్యంలో గురువారం బోధన్ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు. అధ్యక్షులు మురళి కటికల అధ్యకతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించి తీర్మాణాలు చేశారు. పెరిగిన పేపర్, కలర్ ధరలను దృష్టిలో ఉంచుకొని పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీవట్లను పెంచుతున్నట్లుగా ప్రకటించారు.ఇట్టి నిర్ణయాన్ని గౌరవిస్తూ వినియోగదారులు సహకరించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శంకు గణేష్, కార్యదర్శి సోముల అనిల్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఎర్ర శ్రీకాంత్, కోశాధికారి ఉమాకాంత్, మాధవ్, గౌరవ అధ్యక్షులు, అనీల్ గౌడ్, అశోక్,పాండు, ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల్లోనూ ఆగని 108 సేవలు

**- ప్రజలకు అండగా ఆదిలాబాద్ జిల్లా అంబులెన్స్ సిబ్బంది**



ఆదిలాబాద్ గాదిగూడ, జులై 30(విజన్):గత నాలుగు రోజులుగా ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడినప్పటికీ, 108 అంబులెన్స్ సేవలు మాత్రం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాయి.వర్షం వరద పరిస్థితులను లెక్కచేయకుండా అత్యవసర కేసులకు వేగంగా స్పందిస్తూ బాధితులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలిస్తున్నామని అధికారులు తెలిపారు. సాధారణంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా 108 అత్యవసర వైద్య సేవలు నిరంతరంగా కొనసాగుతుంటాయి.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ సమ్రాట్ మాట్లాడుతూ, "ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా వెంటనే 108కు కాల్ చేయాలి. మా సిబ్బంది ప్రతి పరిస్థితిలోనూ స్పందించి ఉచిత వైద్య రవాణా సేవలను అందించేందుకు సిద్ధంగా ఉంటారు" అని తెలిపారు.జిల్లా మేనేజర్ సురం శేఖర్ మాట్లాడుతూ, "భారీ వర్షాలు, వాగులు, దెబ్బతిన్న రహదారులు వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా మా 108 బృందాలు సేవలు ఆపకుండా ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. అత్యవసర సమయంలో ఒక్క కాల్ చేస్తే 108 సేవలు మీకు అందుబాటులో ఉంటాయి. ప్రజలందరూ ఈ ఉచిత అత్యవసర సేవను వినియోగించుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలి...

బోధన్, జులై30 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందించాలని కోరుతూ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న స్కూల్ యూనిఫార్మ్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ వసతి గృహాలలో విద్యార్థులు సరైన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాలలో మంచాలు, బెడ్ షీట్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, కిటికీలకు దోమతెరలు పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలు సరిపడా లేక విద్యార్థులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. సరైన ఆహారం కూడా అందకపోవడం బాధాకరమన్నరు. రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, పోషకాహారం, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాంనగర్ బ్రిడ్జి పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

బెల్లంపల్లి, జూలై 30 విజన్ ఆంధ్ర : గత రెండు రోజు లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో బెల్లంపల్లి పట్టణంలోని 27, 33వ వార్డుల మధ్య ఉన్న రాంనగర్ బ్రిడ్జిపై వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌తో కలిసి బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలను సమీక్షించి పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, బ్రిడ్జిలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అధికారులు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు, హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా గౌరవించాలని, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సూచనలను కచ్చితంగా పాటించాలని కోరారు.



అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించిన కమిషనర్, చిన్నారులు వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.

పరిశీలనలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావస్వాతి , మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్,కృష్ణ 27, 33వ వార్డుల కౌన్సిలర్లు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనుక్, ఇతర పోలీసు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలి...

బోధన్, జులై30 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందించాలని కోరుతూ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న స్కూల్ యూనిఫార్మ్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ వసతి గృహాలలో విద్యార్థులు సరైన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాలలో మంచాలు, బెడ్ షీట్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, కిటికీలకు దోమతెరలు పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలు సరిపడా లేక విద్యార్థులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. సరైన ఆహారం కూడా అందకపోవడం బాధాకరమన్నరు. రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, పోషకాహారం, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మైనారిటీ, కేజీబీవీ విద్యాలయాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి జిల్లా జులై 30 (విజన్ ఆంధ్ర)నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లను పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు బిఆర్ఎస్వి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం, వసతి, భోజనం, ఇతర సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత లోపం మరియు లైటింగ్, కలర్, బిల్డింగ్ క్రాక్స్ వంటివి అత్యవసరంగా మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు.అదే విధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలు సరియైన బాత్రూం, క్లాస్ రూమ్ లల్లో ఫ్యాన్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని మరియు విద్యార్థినిలు చదువుకోవడానికి ఒక్క రీడింగ్ హాల్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో కూడా మాట్లాడి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. అదే విదంగా వర్షాకాలం సందర్భంగా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున దోమల మందు స్ప్రై చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈరోజు సందర్భంగా తెలిపారు.

# చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దు..



**- వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండండి**

**- మర్పల్లి మండల ప్రజలకు ఎస్సై అబ్దుల్ రావుఫ్ విజ్ఞప్తి**

మర్పల్లి, జూలై 30 (విజన్ ఆంధ్ర): వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని మర్పల్లి ఎస్సై అబ్దుల్ రావుఫ్ సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, విద్యుత్ ప్రమాదాలు, విషసర్పాల బెడద, నీటి ప్రవాహాల ప్రమాదాల నుంచి ప్రజలు తమను తాము రక్షించుకోవాలని ఆయన కోరారు.విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, రోడ్లపై మ్యాన్‌హోల్స్, డ్రైనేజీల వద్ద అత్యంత అప్రమత్తంగా నడవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు.

వ్యవసాయ క్షేత్రాలు, పొదలు, చెట్ల పరిసరాల్లో విషసర్పాలు సంచరించే అవకాశం ఉన్నందున రైతులు, కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు మినహా బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని కోరారు.ప్రతి కుటుంబం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి చేసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తీసుకోకుండా తాజా ఆహారాన్ని మాత్రమే వినియోగించాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.వర్షాల సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్సై అబ్దుల్ రావుఫ్ విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ అభివృద్ధికి రూ.76.46 కోట్ల భారీ వరం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నాలుగు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.76.46 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, క్రీడా వసతులు, ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం
- రామంతాపూర్, చెర్లపల్లి, చిలకనగర్, బీరప్పగడ్డ ప్రాంతాల్లో విస్తృత అభివృద్ధి పనులు
- మల్టీ స్పోర్ట్స్ అరేనా, ఆధునిక జిమ్, ఫుట్‌పాత్‌లు, బస్‌స్టాప్‌ల అభివృద్ధికి ప్రాధాన్యం
- ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా రూ.76.46 కోట్ల ప్రాజెక్టులు

కుత్బుల్లాపూర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూ.76.46 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. నాలుగు ప్రధాన ప్రాంతాల్లో చేపట్టనున్న ఈ పనులు పూర్తయితే రహదారులు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, క్రీడా మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి (ఐఏఎస్), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి (ఐఏఎస్), ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా (ఐఏఎస్), కీసర ఆర్డీఓ, ఎంఎంసీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, డిప్యూటీ కమిషనర్ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో క్రీడా వసతుల విస్తరణ**

రామంతాపూర్‌లోని భజరంగ్ వ్యాయామశాల అభివృద్ధికి రూ.90 లక్షలతో గ్రౌండ్ ఫ్లోర్ విస్తరణ, బోర్‌వెల్ ఏర్పాటు, ఆధునిక జిమ్ పరికరాల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన తర్వాత యువతకు అత్యాధునిక క్రీడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

**రూ.56.35 కోట్లతో భారీ మౌలిక వసతులు** రామంతాపూర్ భాగాయత్--ఉప్పల్ ప్రాంతంలో రూ.56.355 కోట్లతో ప్రధాన స్టార్మ్ వాటర్ డ్రైన్లు, ఫుట్‌పాత్‌లు, మల్టీ స్పోర్ట్స్ అరేనా, పలు కాలనీల్లో సీసీ రోడ్లు, వి.టి. కమాన్ వద్ద బస్‌స్టాప్ అభివృద్ధి తదితర పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో వర్షపు నీటి పారుదల వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా, క్రీడా సౌకర్యాలు అందనున్నాయి.

**బొడ్రాయి--చిలకనగర్--బీరప్పగడ్డలో అభివృద్ధి**

రూ.3.23 కోట్లతో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతులు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల పునర్నిర్మాణం, రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి, రహదారుల విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

**చెర్లపల్లిలో రూ.15.97 కోట్ల పనులు :** చెర్లపల్లి, వాంపుగూడ, కాప్రా ప్రాంతాల్లో కల్వర్టుల పునర్నిర్మాణం, విస్తరణ, టెర్షియరీ స్టార్మ్ వాటర్ డ్రైన్లు, ఆర్‌సీసీ పైప్‌లైన్లు, సీసీ రోడ్లు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి పనులను రూ.15.97 కోట్లతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన పట్టణ మౌలిక వసతులు, ఆధునిక పౌర సేవలు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, క్రీడా మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాయని తెలిపారు. అభివృద్ధి పనులను అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో, పూర్తి పారదర్శకతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రూ.76.46 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టులు ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మరో కీలక మైలురాయిగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## వర్షపు నీటిని ఒడిసిపట్టడమే జలసిరి లక్ష్యం

### - సర్పంచ్ పులుమామిడి అశోక్



చేవెళ్ల, జూలై 30 (విజన్ ఆంధ్ర): వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల మట్టాన్ని పెంచవచ్చని, జలసిరి కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నాంచేరి గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో జలసిరి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని ఒడిసిపట్టడమే జలసిరి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, ఊట కుంటల ఏర్పాటుతో వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించే విధానాలపై రైతులు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీత రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి గాయత్రి, ప్రత్యేక అధికారి శంకర్ లాల్, ఈవో రాజశేఖర్, ఉపసర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు, సీసీ మనయ్య, కారోబార్ జంగయ్య, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### గురు పౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

చేవెళ్ల, జూలై 29 (విజన్ ఆంధ్ర): గురు పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని 14వ వార్డులోని శిరిడి సాయిబాబా మందిరంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమిత్ పాండే ఆధ్వర్యంలో సాయిబాబాకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, మహా మంగళహారతి, గురుపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయినామ సంకీర్తన, భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చేవెళ్లతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడొద్దు..

### - ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి: బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్




చేవెళ్ల, జూలై 30 (విజన్ ఆంధ్ర) : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం చేవెళ్లలోని వివేకానంద, శ్రీ చైతన్య కళాశాలల వద్ద "ఫీజులు బకాయి – బీజేపీ లడాయి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా కుండే గణేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించారు. ఈ నిర్లక్ష్యం కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆర్థిక భారం భరించలేక చాలామంది విద్యార్థులు చదువులను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిల ప్రభావం విద్యార్థులకే కాకుండా విద్యాసంస్థలపై కూడా పడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలన్నింటినీ విడుదల చేసి విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. విద్యను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని అన్నారు. విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం బీజేవైఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కుండే గణేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో బీజేపీ, బీజేవైఎం అండగా నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, వెంకటేష్ పాగ, గోటూరి జయశంకర్ గౌడ్, పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రామకృష్ణ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి, సామ కృష్ణారెడ్డి, గాజులగూడం శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్ గౌడ్, అగ్రపల్లి అశోక్, అల్లాడ అభిషేకర్ రెడ్డి, వడ్డే గణేష్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నామకరణం వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



సిర్గాపూర్విజన్ ఆంధ్ర జూలై 30 : నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల నల్లవాగ్ ( సుల్తానాబాద్) గ్రామానికి చెందిన సర్పంచ్ శ్యామ్ ముదిరాజ్ కుమారుడి నామకరణం వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని శ్యామ్ కుటుంబ సభ్యులకు ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు .వారితో మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి ,శ్రీనివాస్ రావు పాటిల్ సర్పంచ్ ,బాణాపురం రాజు ముదిరాజ్ కౌన్సిలర్,జై రాజ్ మాజీ సర్పంచ్,విష్ణువర్ధన్ రెడ్డి,తరుణ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు .